www.prajanaava.in

Telugu Daily

# ప్రజానావ

ప్రతి అక్షరం జనం కోసం..

పేజీలు : 08 | వెల : 5.00

Published from: **Karimnagar,** Circulated to: **Hyderabad, Karimnagar, Warangal, Khammam, Nalgonda, Mahabubnagar, Nizamabad**

హైదరాబాద్ | సంపుటి :2 | సంచిక : 32 | మంగళవారం | 16 జులై 2024



కోపా అమెరికా ఫుట్‌బాల్ ఛాంపియన్ అర్జెంటీనా

8 లో..

స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీ రిజర్వేషన్ల పెంపునకు సంబంధించి కార్యాచరణ ప్రణాళిక రూపొందించాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశించారు. పంచాయతీల ఎన్నికలకు సంబంధించి బీసీ రిజర్వేషన్ల పెంపుపై సచివాలయంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధ్యక్షతన సోమవారం సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్రంలో పంచాయతీ ఎన్నికల్లో రిజర్వేషన్ల అమలు, రాబోయే ఎన్నికల్లో వాటి పెంపునకు సంబంధించిన అంశాలను వెల్లడించాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధికారులకు సూచించారు. గత పంచాయతీ ఎన్నికల అనుసరించిన విధానం, రానున్న పంచాయతీ ఎన్నికలకు సన్నద్ధమవుతున్న తీరును అధికారులు సీఎం రేవంత్‌కు వివరించారు. ఇప్పటికే కుల గణనకు ఆమోదం తెలిపినందున, దాని ఆధారంగా పంచాయతీ ఎన్నికలకు వెళ్తే ఎలా ఉంటుందని, అందుకు ఎంత సమయం తీసుకుంటారని సీఎం అధికారులను ప్రశ్నించారు.



# స్థానిక ఎన్నికలపై సీఎం రేవంత్ దృష్టి

## బీసీ రిజర్వేషన్ల పెంపునకు కార్యాచరణ

## సచివాలయంలో ఉన్నతస్థాయి సమీక్ష

**హైదరాబాద్, ప్రజానావ:** బీసీ రిజర్వేషన్ల పెంపుతో పాటు స్థానిక సంస్థలకు కేంద్ర ప్రభుత్వం నుంచి వచ్చే నిధులు ఆగిపోకుండా త్వరగా ఎన్నికలు నిర్వహించేందుకు అవసరమైన ప్రణాళిక సిద్ధం చేయాలని సీఎం రేవంత్‌రెడ్డి ఆదేశించారు. కర్ణాటకలో 2015 లో, బిహార్‌లో 2023లో కుల గణన చేశారని, ఆంధ్రప్రదేశ్‌లో కుల గణన చేసిన వివరాలు ఇంకా బయటపెట్టలేదని అధికారులు వివరించారు. 2011లో కేంద్ర ప్రభుత్వం అనుసరించిన కుల గణన ఫార్మాట్ 53 కాలమ్స్‌తో ఉందని, దానికి మరో మూడు కాలమ్స్ జోడించి కుల గణన చేపడితే కనీసం అయిదున్నర నెలల సమయం పడుతుందని అధికారులు వివరించారు. సమావేశంలో రిజర్వేషన్ల పెంపు అంశంపై సుదీర్ఘ చర్చ సాగింది. ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క, వైద్యారోగ్య, కుటుంబ సంక్షేమ శాఖ మంత్రి దామోదర రాజనరసింహ, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్, పంచాయతీ రాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి సీతక్క, దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ, ముఖ్యమంత్రి సలహాదారు వేం నరేందర్ రెడ్డి, ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న, రాష్ట్ర మాజీ మంత్రి కె.జానారెడ్డి, బీసీ కమిషన్ చైర్మన్ వకుళాభరణం కృష్ణమోహన్ రిజర్వేషన్ల పెంపు సాధ్యాసాధ్యాలపై తమ అభిప్రాయాలను వెల్లడించారు.

మిగతా 2 లో

# రైతుభరోసాపై అసెంబ్లీలో చర్చ

## అందరి అభిప్రాయాలు తీసుకునే నిర్ణయం


## ప్రతిపైసా ప్రజాశ్రేయస్సు కోసమే ఖర్చు

## రైతుభరోసా అభిప్రాయ సేకరణలో భట్టి




**వరంగల్, ప్రజానావ:** రైతు భరోసాపై అసెంబ్లీలో చర్చ పెడుతామని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క అన్నారు. ఆగస్టు నాటికి రైతులందరికీ రుణమాఫీ పూర్తి చేస్తామని హామీ ఇచ్చారు. రైతులకు బీమా సౌకర్యం కల్పించేందుకు సీఎం యత్నిస్తున్నారని తెలిపారు. హనుమకొండ జిల్లాలోని కలెక్టర్ కాన్ఫరెన్స్ హాల్‌లో రైతు భరోసాపై రైతుల నుంచి అభిప్రాయ సేకరణ చేపట్టారు. కేబినెట్ సబ్ కమిటీ చైర్మన్ భట్టి విక్రమార్క, మంత్రులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, తుమ్మల నాగేశ్వర్ రావు, సీతక్క, కొండా సురేఖ ఈ కార్యక్రమానికి హాజరయ్యారు. ఈ సందర్భంగా మాట్లాడిన డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క రైతు భరోసాపై రైతులందరి అభిప్రాయాలు తీసుకుంటామని చెప్పారు. వరంగల్ నుంచే రాహుల్ గాంధీ రైతు భరోసా హామీ ఇచ్చారని గుర్తు చేశారు. ప్రతీ హామీని నెరవేరుస్తున్నామని చెప్పారు. రైతులకు అన్ని విధాలుగా అండగా ఉంటామన్నారు మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి. రైతు భరోసాపై ప్రతి ఒక్కరి సూచనలు తీసుకుంటున్నామన్నారు. రైతులకు ఇచ్చిన హామీలపై మాట తప్పబోమన్నారు. నిరుద్యోగులను కొందరు కావాలనే రెచ్చగొడుతున్నారని చెప్పారు. గత ప్రభుత్వం రైతులన్నిండా ముంచిందననారు. గత ప్రభుత్వం నాలుగు గోడల మధ్యే నిర్ణయాలు తీసుకుందన్నారు.

మిగతా 2 లో



## ఇక ఆన్‌లైన్‌లో సీఎం రిలీఫ్ ఫండ్

అమల్లోకి వచ్చిన ఆన్‌లైన్ విధానం

2 లో..



## పదేళ్ల పాటు నిరంకుశ పాలన చేసి ఇప్పుడు నీతులా ?

- కేసీఆర్ చిల్లర రాజకీయాలు మానుకోవాలి
- కృత్రిమ ఉద్యమాలతో విద్యార్థులను రెచ్చగొట్టే కుట్రలు
- ప్రణాళిక బోర్డు ఉపాధ్యక్షులు జి. చిన్నారెడ్డి

2 లో..



## రాజ్యసభలో 20 స్థానాలు ఖాళీ

- ఈ యేడే ఎన్నికల నిర్వహణ
- ఎగువసభలో తగ్గిన బీజేపీ బలం

3 లో..



## ప్రాజెక్టుల పేరుతో వేలకోట్ల స్కామ్

- నిరుద్యోగులతో రాజకీయ డ్రామాలు
- పాలమూరును ముంచిన కేసీఆర్
- మండిపడ్డ మంత్రి కోమటిరెడ్డి

**మహబూబ్‌నగర్, ప్రజానావ:** బీఆర్ఎస్ పార్టీ నిరుద్యోగులతో రాజకీయాలు చేయాలని చూస్తుందని మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి మండిపడ్డారు. తాము మంచి చేయాలని చూస్తుంటే అడ్డుకుంటున్నారని అన్నారు. పదేళ్ల కాలంలో కేసీఆర్ నిరుద్యోగుల గురించి ఎప్పుడు మాట్లాడలేదని ఇప్పుడు డీఎస్సీ ద్వారా నిరుద్యోగులకు మంచి చేయాలని చూస్తుంటే తప్పుదారి పట్టిస్తున్నారని విమర్శించారు. పాలమూరు, కొడంగల్ ప్రాజెక్టుపై ప్రత్యేక దృష్టి

మిగతా 2 లో

## ప్రజానావ కథనానికి స్పందన..

- నాలాపై అక్రమ కట్టడం కూల్చివేత
- 'ప్రజానావ' దినపత్రికకు స్థానికుల కృతజ్ఞత




**ఖైరతాబాద్, ప్రజానావ:** హైదరాబాద్‌లోని ఫిల్మ్‌నగర్ బీజేఆర్ నగర్‌కు ఆనుకొని ఉన్న నాలాపై నిర్మించిన అక్రమ కట్టడాన్ని గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ (జీహెచ్ఎంసీ) అధికారులు సోమవారం కూల్చివేశారు. ఈ అక్రమ కట్టడంపై ఈ నెల 14న 'ఎవరిచ్చినా ధైర్యం' అనే శీర్షికన 'ప్రజానావ' దినపత్రికలో కథనం ప్రచురితమైంది. ఈ సందర్భంగా అక్రమ కట్టడం కూల్చిన వేసిన అనంతరం అధికారులు మాట్లాడుతూ నాలాలపై ఎవరైనా అక్రమ కట్టడాలు నిర్మిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఇప్పటివరకు తమ దృష్టికి వచ్చిన అక్రమ కట్టడాలను కూల్చివేశామని, ఇంకా మరెక్కడైనా అక్రమ కట్టడాలు నిర్మిస్తే ప్రజలు ఫిర్యాదు చేయాలని సూచించారు. ఇదిలాఉంటే తమ సమస్యలతో పాటు ప్రభుత్వ ఆస్తులను అక్రమార్కుల చేతుల్లోకి వెళ్లకుండా అడ్డుకున్న 'ప్రజానావ' దినపత్రిక యాజమాన్యానికి స్థానికులు కృతజ్ఞతలు చెప్పారు. పత్రిక ప్రారంభించిన అనతికాలంలోనే ప్రజల సమస్యలను ఎలుగెత్తి చాటుతున్న పత్రికపై ప్రశంసలు కురిపించారు. రానున్న రోజుల్లోనూ ప్రజల పక్షాన అండగా నిలబడాలని ఆకాంక్షించారు.



## బీఆర్ఎస్‌ను వీడిన మరో ఎమ్మెల్యే

- కాంగ్రెస్‌లో చేరిన గూడెం మహిపాల్ రెడ్డి
- కండువా కప్పి ఆహ్వానించిన సీఎం రేవంత్

2 లో..



## ఏఐసీసీ డైరెక్షన్ మేరకే చేరికలు

- ఫిరాయింపులకు వ్యతిరేకమైనా అనివార్యం
- దళితులకు వ్యతిరేకంగా మోదీ, కేసీఆర్ కుట్రలు
- మాజీ ఎంపీ, కాంగ్రెస్ నేత మధుయాష్కీ

2 లో..




## రేషన్ కార్డు ఆధారంగా రైతు రుణమాఫీ

మార్గదర్శకాలు విడుదల

3 లో..

## బీఆర్ఎస్ ఎమ్మెల్యేల హక్కులకు భంగం

3 లో..

- ప్రొటోకాల్ పాటించకుండా అవమానం
- సబితా ఇంద్రారెడ్డి ఘటపై స్పీకర్‌కు కేటీఆర్ లేఖ



## ఆభరణాల తరలింపునకు మరో రోజు నిర్ణయం

- భాండాగారానికి పాముల కాపలా అబద్ధం
- తోసిపుచ్చిన ప్రత్యేక న్యాయమూర్తి

3 లో..

## డ్రగ్స్ నిందితుల్లో రకుల్ ప్రీత్ సోదరుడు

అమన్ ప్రీత్ సింగ్ సహా ఐదుగురి అరెస్ట్

## రామసేతు వంతెన కాల్పనికం కాదు

- అది నిజమైన సేతువే
- నిర్ధారించిన ఇస్రో

2 లో..



# స్థానిక ఎన్నికలపై సీఎం రేవంత్ దృష్టి

(మొదటిపేజీ తరువాయి)

ఉమ్మడి రాష్ట్రం నుంచి తెలంగాణలో జరిగిన పంచాయతీ ఎన్నికల వరకు అనుసరించిన విధానాలు, వివిధ రాష్ట్రాల స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీ రిజర్వేషన్లపై సుప్రీంకోర్టులో దాఖలైన కేసులు, వాటి తీర్పులు, పర్యవసానాలను మాజీ మంత్రి జానారెడ్డి వివరించారు. అనంతరం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్పందిస్తూ పంచాయతీ ఎన్నికల్లో రిజర్వేషన్ల అమలుకు ఇప్పటి వరకు అనుసరించిన విధానాలపై కాల క్రమ పట్టిక రూపొందించాలని, ఏవైనా సందేహాలు వస్తే మాజీ మంత్రి జానారెడ్డితో పాటు పంచాయతీరాజ్ శాఖ నిపుణులు, మాజీ ఉన్నతాధికారుల సలహాలు తీసుకోవాలని, చట్టపరమైన విషయాల్లో అడ్వకేట్ జనరల్‌తో చర్చించాలని సూచించారు. మిగతా రాష్ట్రాలు రిజర్వేషన్ల విషయంలో అనుసరిస్తున్న విషయాలపై అధ్యయనం చేయాలని ఆదేశించారు. త్వరగా ఆయా అంశాలపై నివేదిక రూపొందిస్తే శాసనసభ సమావేశాలకు ముందే మరోసారి సమావేశమై ఈ అంశంపై తుది నిర్ణయం తీసుకుందామని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి పేర్కొన్నారు. ఈ సమావేశంలో ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి, ముఖ్యమంత్రి ముఖ్య కార్యదర్శి వి.శేషాద్రి, ముఖ్యమంత్రి కార్యదర్శి డాక్టర్ జి.చంద్రశేఖర్ రెడ్డి, బీసీ సంక్షేమ శాఖ ముఖ్య కార్యదర్శి బుర్రా వెంకటేశం, పంచాయతీరాజ్ శాఖ కార్యదర్శి డి.ఎస్.లోకేష్ కుమార్, న్యాయశాఖ కార్యదర్శి రెండ్ల తిరుపతి తదితరులు పాల్గొన్నారు.

# ప్రాజెక్టుల పేరుతో వేలకోట్ల స్కామ్

(మొదటిపేజీ తరువాయి)

పెట్టి త్వరలోనే వాటిని పూర్తి చేస్తామన్నారు. బీఆర్ఎస్ పార్టీలో నలుగురు ఎమ్మెల్యేలే మిగులుతారని మిగిలినవారంతా కాంగ్రెస్ పార్టీలో జాయిన్ అవుతారని చెప్పారు. కరీంనగర్ లో ఓడిపోతానని తెలిసి కేసీఆర్ మహబూబ్ నగర్ నీటిని కరీంనగర్‌కు తరలించాడని ఆరోపించారు. రాజకీయ భిక్ష పెట్టిన పాలమూరుకు తీరని అన్యాయం చేశారన్నారు. ప్రాజెక్టుల పేరిట కోట్ల రూపాయల స్కాంకు కేసీఆర్ తెరతీశారని అన్నారు. హరీష్ రావు, కేటీఆర్‌లు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి గురించి మాట్లాడటం హాస్యాస్పదంగా ఉందన్నారు. రాబోయే రోజుల్లో మహబుబ్‌నగర్‌కు మంచి రోజులు తెస్తామని చెప్పారు. ఎవరెన్ని చేసినా తాము ఇచ్చిన హామీలను నెరవేర్చే ముందుకు వెలుతున్నామన్నారు. కొడంగల్ కు బీఆర్ఎస్ నిధులు ఇవ్వలేదని కానీ ఈరోజు కొడంగల్‌కు వరాల జల్లు కురుస్తోందని చెప్పారు. కేసీఆర్‌ను అసెంబ్లీకి ఆహ్వానిస్తున్నామని చేసిన తప్పుకు అందరూ శిక్ష అనుభవించాల్సిందేనని రాబోయే రోజుల్లో చట్టం తన పని తాను చేసుకుపోతోందని చెప్పారు మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి. ప్రాజెక్టుల పేరిట మాజీ సీఎం కేసీఆర్ వేల కోట్ల రూపాయల స్కాం కు తెరలేపారని మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి సంచలన ఆరోపణలు చేశారు. ఆయనకు రాజకీయ బిక్ష పెట్టిన పాలమూరుకు తీరని అన్యాయం చేశారని ధ్వజమెత్తారు. తెలంగాణ రాష్ట్రాన్ని కేసీఆర్ భారీ అప్పుల ఊబిలో నెట్టివేశారని ఫైర్ అయ్యారు. రోజు ప్రభుత్వ ఉద్యోగులకు తమ ప్రభుత్వంలో మొదటి తారీఖున జీతాలు వేస్తున్నామని గుర్తుచేశారు. మహబుబ్ నగర్ జిల్లా ప్రజలను మోసం చేసి పక్క రాష్ట్రాలకు పంపి వారిని లేబర్‌గా మార్చారని మండిపడ్డారు. కేసీఆర్ మహబూబ్‌నగర్ జిల్లాలో కట్టిన ఒక్క ప్రాజెక్టు పాలమూరుకు ఉపయోగ పడలేదని మండిపడ్డారు. మహబుబ్ నగర్ జిల్లాలో మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి పర్యటించారు. ఈ సందర్భంగా విలేకరులతో మంత్రి కోమటిరెడ్డి మాట్లాడుతూ... తాము అధికారంలోకి రాగానే ఇచ్చిన మాట ప్రకారం మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం కల్పించామని తెలిపారు. 0 బిల్లులతో ప్రతి పేదవాడికి కరెంట్ బిల్లులు లేకుండా చేస్తున్నామని వివరించారు. భద్రాచలం రాముల వారి సన్నిధి నుంచే ప్రతి పేదవాడికి రూ.5లక్షలతో డబుల్ బెడ్ ఇల్లు కేటాయించే కార్యక్రమాన్ని చేపడుతామని ప్రకటించారు.

# సచివాలయ ముట్టడికి యత్నించిన బీసీ జనసభ

- సచివాయంలోకి చొచ్చుకుని పోయే యత్నం
- రాజారాం యాదవ్ తదితరుల అరెస్ట్
- అరెస్టులను ఖండిరచిన కేటీఆర్

**హైదరాబాద్, ప్రజానావ:** తెలంగాణ సెక్రటేరియట్ వద్ద సోమవారం ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి. డీఎస్సీ పరీక్షలు వాయిదా వేయడం సహా, బీసీ కులగణన, బీసీలకు 42 శాతం రిజర్వేషన్ల అమలు వంటి ప్రధాన డిమాండ్లతో బీసీ జనసభ నాయకులు, నిరుద్యోగులు సచివాలయం వద్దకు చేరుకుని ఆందోళనకు దిగారు. ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేస్తూ సచివాలయంలోకి వెళ్లేందుకు యత్నించగా వారిని పోలీసులు అడ్డుకున్నారు. దీంతో తోపులాట చోటు చేసుకుంది. పోలీసులతో వారు వాగ్వాదానికి దిగారు. ఈ క్రమంలో బీసీ జనసభ రాష్ట్ర అధ్యక్షుడు రాజారాం యాదవ్ సహా ఆందోళన కారులను అరెస్ట్ చేసి డీసీఎం వాహనంలో పోలీస్ స్టేషన్‌కు తరలించారు. నిరుద్యోగుల సెక్రటేరియట్ ముట్టడి పిలుపులో భాగంగా బీసీ జనసభ కార్యకర్తలు సచివాలయంలోకి చొచ్చుకెల్లేందుకు ప్రయత్నిం చారు. ఈ క్రమంలో నిరుద్యోగలు, జనసభ కార్యకర్తలు, పోలీసులకు మధ్య తోపులాట చోటు చేసుకున్నది. సెక్రటేరియట్‌లోకి వెళ్లేందుకు ప్రయత్నించిన బీసీ జనసభ కార్యకర్తలను పోలీసులు పట్టుకున్నారు. సీఎం రేవంత్ రెడ్డి, ప్రభుత్వానికి వ్యతిరేక నినాదాలతో హోరెత్తింది. జనసభ అధ్యక్షుడు రాజారాం యాదవ్ సహా కార్యకర్తలను అరెస్టు చేసి అక్కడి నుంచి తరలించారు. ఈ క్రమంలో డీఎస్సీని వాయిదా వేయాలని రాజారాం యాదవ్ డిమాండ్ చేశారు. డీఎస్సీని వాయిదావేయకపోతే సీఎం రేవంత్ రెడ్డి ఇంటిని ముట్టడిస్తామని హెచ్చరించారు. కాగా, కాంగ్రెస్ పార్టీ ఎన్నికల్లో ఇచ్చిన హామీల మేరకు ఏటా రెండు లక్షల ఉద్యోగాల భర్తీ, జాబ్ క్యాలెండర్ విడుదల, మెగా డీఎస్సీ నోటిఫికేషన్, గ్రూప్ 2, 3 పోస్టుల పెంపు, డీఎస్సీ పరీక్షల వాయిదా, గ్రూప్-1 మెయిన్‌కు 1:100 పద్ధతిలో అభ్యర్థులను పిలవాలనే డిమాండ్లతో నిరుద్యోగులు, ఉద్యోగార్థులు రాష్ట్ర సచివాలయం ముట్టడికి పిలుపునిచ్చారు. ఈ నేపథ్యంలో సెక్రెటేరియట్ పోలీసుల వలయంలోకి వెళ్లింది. పెద్ద సంఖ్యలో విద్యార్థులు తరలిరానున్న నేపథ్యంలో సచివాలయం వద్ద భారీగా పోలీసులును మోహరించారు. బాహుబలి బారికేడ్లు, ఇనుపకంచెలు, వాటర్ క్యానన్లను ఏర్పాటు చేశారు. రాష్ట్రం నలుమూలల నుంచి సచివాలయ ముట్టడికి తరలి వస్తున్న విద్యార్థులు, నిరుద్యోగులను పోలీసులు ఎక్కడికక్కడ అరెస్టు చేసారు. ఇదిలావుంటే నిరుద్యోగ యువకులు తమ డిమాండ్ల సాధన కోసం ఆందోళన చేస్తుంటే ప్రభుత్వం దుర్మార్గపూరితంగా వ్యవహరిస్తోందని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ మండిపడ్డారు. వారి సమస్యలను సానుకూల థృక్పథంతో నెరవేర్చాల్సింది పోయి నిర్భంధం పెడతూ అరెస్టులు చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. విద్యార్థుల డిమాండ్ల కోసం సెక్రటేరియేట్ ముట్టడికి ప్రయత్నించిన రాజారాం యాదవ్ సహా ఇతర విద్యార్థి నాయకులను అరెస్ట్ చేయటాన్ని కేటీఆర్ ఖండిరచారు. రాజారాం యాదవ్ పట్ల పోలీసులు దురుసుగా ప్రవర్తించారంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు. అధికారంలోకి రాగానే నిరుద్యోగ సమస్య లేకుండా చేస్తామని నమ్మబలికిన సర్కార్ ఇప్పుడు వారిని గాలికి వదిలేసిందని కేటీఆర్ ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం దృష్టికి సమస్యలను తీసుకురావటం, శాంతియుతంగా ఆందోళన చేయటం కూడా ఈ ప్రజాపాలన నిషేధమా అని కేటీఆర్ ప్రశ్నించారు. గత కొన్ని రోజులుగా విద్యార్థులు, నిరుద్యోగుల పట్ల ఈ ప్రభుత్వం అణిచివేత ధోరణిని సాగిస్తుందని ఇది ఎంత మాత్రం మంచిది కాదని హెచ్చరించారు. పోలీసులు అరెస్ట్ చేసిన రాజారాం యాదవ్ సహా మిగతా విద్యార్థి నాయకులందరినీ బేషరతుగా వెంటనే విడుదల చేయాలని కేటీఆర్ డిమాండ్ చేశారు. నిరుద్యోగులను రెచ్చగొట్టి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ సర్కార్ వారిని ఇప్పుడు పట్టించుకోవటం మానేసిందని కేటీఆర్ అన్నారు. ఇప్పుడు విద్యార్థులు, నిరుద్యోగులు చేస్తున్న డిమాండ్లను పరిష్కరించకుంటే ఏ నిరుద్యోగులను రెచ్చగొట్టి గద్దెనెక్కారో ఇప్పుడు వాళ్లే ఈ ప్రభుత్వం పతనానికి కారణమవుతారన్నారు. నిరుద్యోగ డిమాండ్లను పరిశీలించకుండా ప్రభుత్వం ఇలాగే మొండి వైఖరి అవలంభిస్తే తప్పకుండా బీఆర్ఎస్ తరఫున పెద్ద ఎత్తున ఆందోళన చేస్తామని కేటీఆర్ హెచ్చరించారు.

# రైతుభరోసాపై అసెంబ్లీలో చర్చ

(మొదటిపేజీ తరువాయి)

నిరుద్యోగుల పేరుతో బీఆర్ఎస్ రాజకీయాలు చేస్తోందని విమర్శించారు. అర్హులకే రైతు రైతు భరోసా పథకం వర్తిస్తుందన్నారు. తమ ప్రభుత్వం ఓపెన్ మైండ్ గా ఉంటుందని.. గత ప్రభుత్వం అనర్హులకు రైతు బంధు ఇచ్చిందననారు. బీఆర్ఎస్ హయాంలో రైతులకు న్యాయం జరగలేదన్నారు. ఇకపోతే ప్రజల నుండి పన్నుల రూపంలో వచ్చే ప్రతీ పైసా ప్రజా సంక్షేమం కోసమే ఖర్చు పెడతామని ఉప ముఖ్యమంత్రి బట్టి విక్రమార్క అన్నారు. రైతు భరోసా పథకం అవగాహన సదస్సుకు ఉప ముఖ్యమంత్రి బట్టి విక్రమార్క హాజరయ్యారు. స్థానిక ఎమ్మెల్యేలు ప్రజా ప్రతినిధులు అధికారులు స్వాగతం పలికారు. అనంతరం భట్టి విక్రమార్క మాట్లాడుతూ.. ఇందిరమ్మ రాజ్యంలో తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మక మైన హామీలను నెరవేర్చిందన్నారు. మాది ప్రజా ప్రభుత్వం కాబట్టి.. ప్రజల అభిప్రాయం మేరకు నిర్ణయాలు తీసుకుంటామన్నారు. ప్రజల నుండి పన్నుల రూపంలో వచ్చే ప్రతీ పైసా ప్రజా సంక్షేమం కోసమే ఖర్చు పెడతామన్నారు. అడ్డగోలుగా వాటిని దుర్వినియోగం చేయమని తెలిపారు. రైతు భరోసా సదస్సుకు మంత్రులు, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, తుమ్మల



నాగేశ్వర రావు, కొండా సురేఖ.. 12 నియోజకవర్గాల ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీ ఎంపీ రైతు సంఘ నాయకులు హాజరయ్యారు. రైతు భరోసా విధివిధానాలపై రైతులు, రైతు సంఘాలు, ప్రజాప్రతినిధులు, ఇతర వర్గాల నుంచి మంత్రివర్గ ఉపసంఘం అభిప్రాయాలను సేకరించారు. రైతుబంధులో తప్పులు జరిగాయని మంత్రి సీతక్క అన్నారు. నిజానికి వ్యవసాయం చేసిన రైతులకు కాకుండా పట్టాలు ఉన్న వారికి మాత్రమే రైతు బందు గతంలో ఇచ్చారన్నారు. పట్ట బందు గానే మారిందన్నారు. 40 ఏళ్ల క్రితం భూములు అమ్ముకొని పేరు మారకపోవడంతో సాగు చేసే రైతులకు పెట్టుబడి రాలేదన్నారు. ఈ లాంటి సదస్సులో గతంలో జరిగిన లోపాలను సరిచేసి నిజమైన న్యాయం జరిగేలా చర్యలు తీసుకోవాలని అన్నారు. ఈ సదస్సు మంచి వచ్చే సూచనతో రైతులకు న్యాయం జరిగేలా చూడాలన్నారు. మరోవైపు మంత్రి కొండా సురేఖ మాట్లాడుతూ.. రైతు బంధు పథకం లో భూ స్వాములకు కాకుండా నిజమైన రైతులకు ఇవ్వాలని తెలిపారు. గత ప్రభుత్వం హయం లో భూ స్వాముల కు లక్షల రూపాయలు పొందారన్నారు. నిజమైన రైతులకు ఆడాల్సిన పెట్టుబడి సహాయం ఆడలేదన్నారు. రాజశేఖర్ రెడ్డి ప్రభుత్వం లో రైతులకు సబ్సిడీలు అందాయని తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం రైతులకు న్యాయం జరిగిందన్నారు. పశువులకు కూడా ఇన్స్యూరెన్స్ చేయించాలన్నారు. పశువులు చనిపోతే రైతులకు నష్టం జరుగుతోందని తెలిపారు.

# ఏఐసీసీ డైరెక్షన్ మేరకే చేరికలు

- ఫిరాయింపులకు వ్యతిరేకమైనా అనివార్యం
- దళితులకు వ్యతిరేకంగా మోదీ, కేసీఆర్ కుట్రలు
- మాజీ ఎంపి, కాంగ్రెస్ నేత మధుయాష్కీ

**హైదరాబాద్, ప్రజానావ:** ఏఐసీసీ డ్కెరెక్షన్ మేరకే చేరికలు జరుగుతున్నాయని కాంగ్రెస్ సీనియర్ నేత మధుయాష్కీ గౌడ్ అన్నారు. పార్టీ ఫిరాయింపులకు పార్టీ వ్యతిరేకమైనా తెలంగాణలో అనివార్యమైందని తెలిపారు. కేంద్రంలో అధికారంలోకి వస్తాం అనుకున్నామని చెప్పారు. మంత్రి పదవులు ఇస్తామని ఎవరికీ చెప్పలేదని అన్నారు. కాంగ్రెస్ గెలిచిన మూడు రోజులకే సర్కార్ కూలిపోతుందని బీఆర్ఎస్ నేతలు అన్నారని గుర్తుచేశారు. కేసీఆర్ అహంకారంతోనే అసెంబ్లీ ఎన్నికల్లో ఓడిపోయారని అన్నారు. అంబేద్కర్ పేరువిరీదున్న ప్రాణహిత చేవెళ్లను కాదని కాళేశ్వరం కట్టారని చెప్పారు. దళిత నేత భట్టి విక్రమార్క సీఎల్పీ నేతగా ఉన్నప్పుడు ఆ హోదా పోయేలా కేసీఆర్ చేశారని మండిపడ్డారు. సోమవారం గాంధీభవన్‌లో మధుయాష్కీ విలేకరులతో మాట్లాడుతూ.. దళితులకు వ్యతిరేకంగా మోదీ, కేసీఆర్ పనిచేశారని ధ్వజమెత్తారు.తాము ఎమ్మెల్యేలను పైసలిచ్చి కొనుకోవడం లేదని స్పష్టం చేశారు. వేరే పార్టీలో గెలిచిన వారికి బీజేపీ ఇతర రాష్ట్రాల్లో మంత్రి పదవులు ఇస్తుందని చెప్పారు. పీసీసీ చీఫ్ ఎంపికపై ఢల్లీలో అసలు చర్చ జరగలేదు. మంత్రి వర్గ విస్తరణపై జరిగింది. ఎవరెవరికి మంత్రి పదవులివ్వాలి. ఏ శాఖలు ఇవ్వాలనేదానిపై చర్చ జరిగింది. అదేరోజు పీసీసీపై ఐదు నిమిషాలు చర్చించి పక్కకు పెట్టారు. కొందరు మంత్రులు కూడా తమకు సరైన శాఖలు ఇవ్వలేదని ఫిర్యాదు చేశారు. మంత్రులపై సమన్వయం చేసే దానిపై చర్చ జరిగింది. కార్పొరేషన్ చైర్మన్ల నియామకంలో ఇన్‌చార్జి దీపాదాస్ మున్షీ పాత్ర ఏమి లేదు. కార్పొరేషన్ చైర్మన్ల విషయంలో సీఎం రేవంత్ రెడ్డి, మంత్రులు శ్రీదర్ బాబు, ఉత్తమ్ కుమార్ రెడ్డి నిర్ణయం తీసుకున్నారు. గత ప్రభుత్వంలో పని చేసిన అధికారులు కేసుల నుంచి తప్పించాలని కోరుతున్నారు. దానికి ప్రతిఫలంగా రూ.100 కోట్లు ఇస్తామని తిరుగుతున్నారు. ప్రభుత్వంలోని కొందరు పెద్దల చుట్టూ అవినీతి అధికారులు ప్రదక్షిణలు చేస్తున్నారు. కేసీఆర్ తప్పు చేయకపోతే కమిషన్‌ను రద్దు చేయాలని సుప్రీం కోర్టుకు ఎందుకు వెళ్లారని మధుయాష్కీ తెలిపారు. కాంగ్రెస్ పార్టీలో 50 ఏళ్లకు పైగా ఉన్నాను. నేను ఏ పార్టీ మారలేదు. మొదటి నుంచి కాంగ్రెస్ పార్టీలోనే ఉన్నాను. ఎమ్మెల్సీ కవిత విడుదలపైనే బీఆర్ఎస్ ఫోకస్ పెట్టింది. కవిత విడుదల కోసం బీజేపీ, బీఆర్ఎస్ పార్టీలను మెర్జ్ చేయాలని కేసీఆర్, కేటీఆర్ చూస్తున్నారు. దానిపై ఢల్లీలో మంతనాలు చేస్తున్నారు. మాజీ మంత్రి హరీష్ రావుపై కేంద్ర మంత్రి బండి సంజయ్ ప్రేమ ఒలకపోయాడానికి అదే కారణం. బీఆర్ఎస్ పార్టీ విలీనంపై కేంద్ర బీజేపీ ఒకే చెబుతున్నా, స్టేట్ బీజేపీ నేతలు వద్దంటున్నారు. అవసరమైతే కొందరు బీఆర్ఎస్ నేతలను పార్టీలో చేర్చుకోవాలని జాతీయ బీజేపీ నాయకులు అంటున్నా రు‘ అని మధుయాష్కీ తెలిపారు. కేసీఆర్ మంత్రులకు కూడా అపాయింట్మెంట్ ఇవ్వలేదు. గతంలో హోం మంత్రి మహమ్మద్ అలీ ప్రగతిభవన్‌కు పోతే హోం గార్డుతో వెనక్కి పంపించారు. ప్రజలు విసిగి వేసారిపోయి కాంగ్రెస్ పార్టీకు అధికారం ఇచ్చారు. రైతు కుటుంబం నుంచి వచ్చిన రేవంత్ సీఎం అయితే కేసీఆర్ ఓర్వడం లేదు.రేవంత్‌పై అసూయతో కుట్ర చేస్తున్నారు. పార్టీ అధికారంలోకి రావడానికి రేవంత్, నేను చాలా కష్టపడ్డాం. నేను నేరుగా అమెరికా నుండి వచ్చి ఎన్నికల్లో పోటీ చేయలేదు. నేను విద్యార్థి దశ నుంచి రాజకీయాల్లో ఉన్నాను‘ అని మధుయాష్కీ పేర్కొన్నారు.

# పదేళ్ల పాటు నిరంకుశ పాలన చేసి ఇప్పుడు నీతులా ?

**హైదరాబాద్, ప్రజానావ:** పదేళ్లుగా తెలంగాణలో నిరంకుశ పాలన నడిచిందని.. కేసీఆర్ ఇనుప కంచలు వేసి ప్రగతి భవన్ రానీయకుండా చేశారని తెలంగాణ ప్రణాళిక బోర్డు ఉపాధ్యక్షులు చిన్నారెడ్డి అన్నారు. బుల్డోజర్లు పెట్టి రేవంత్ రెడ్డి ఇనుపకంచెలు తొలగించారని తెలిపారు. కృత్రిమ ఉద్యమాలను మాజీ సీఎం కేసీఆర్ సృష్టిస్తున్నారని మండిపడ్డారు. కేసీఆర్ చిల్లర రాజకీయాలు మానుకోవాలని హితవు పలికారు. 30 లక్షల ఉద్యోగాలు కల్పించేందుకు రాష్ట్ర ప్రభుత్వం సిద్ధంగా ఉందని హామీ ఇచ్చారు. స్కిల్ డెవలప్మెంట్ సెంట్రల్ ఏర్పాటు చేయబోతున్నామని తెలిపారు. విద్యా, వైద్యం, వ్యవసాయం ప్రధాన ప్రాధాన్యతగా ప్రభుత్వం ముందుకెళ్తుందని వివరించారు. గత ప్రభుత్వం ఖజానా పూర్తిగా ఖాళీ చేసి వెళ్లిపోయిందని ధ్వజమెత్తారు. ఇలాంటి పరిస్థితుల్లో కూడా ప్రభుత్వం ఎంతో గొప్పగా కార్యక్రమాలు నిర్వహిస్తోందని.. దీన్ని ఆలోచించాలని అన్నారు. విద్యార్థులు తప్పుడు మాటలు వినద్దొని. తప్పుదోవ పట్టద్దొని చెప్పారు. ఈ ప్రభుత్వం నిరుద్యోగులు, విద్యార్థులకు అండగా ఉంటుందని మాటిచ్చారు. నిరుద్యోగ యువకులు కొందరి ప్రొద్భలం వల్ల ఆందోళనలు చేస్తున్నారని అన్నారు. బీఆర్ఎస్ నేతలు రెచ్చ గొట్టి విద్యార్థుల జీవితాలతో చెలగాటమాడొద్దని హితవు పలికారు. విద్యార్థుల బలిదానం, త్యాగాలను గుర్తించి తెలంగాణను ఏఐసీసీ అగ్రనేత సోనియాగాంధీ ఇచ్చారని గుర్తుచేశారు. సోమవారం తెలంగాణ సచివాలయం విలేకరుల పాయింట్ లో చిన్నారెడ్డి పలు కీలక విషయాలు వెల్లడిరచారు. లక్ష 7వేల ఉద్యోగాలు ఖాళీగా ఉన్నాయని ఆ రోజు మాజీ సీఎం కేసీఆర్ చెప్పారని తెలిపారు. వాటిని భర్తీ చేయక ఆయన దిగిపోయే నాటికి చనిపోయే వాటిని కలుపుకుంటే రెండు లక్షల ఉద్యోగాలు ఖాళీగా ఉన్నాయని అన్నారు. నిరుద్యోగుల పైన ప్రేమ ఉంటే ఉద్యమంలో విద్యార్థుల ప్రాణత్యాగలతో తెచ్చుకున్న తెలంగాణలో ముఖ్యమంత్రి అయిన మూడు నెలల్లోనే కేసీఆర్ ఉద్యోగాలు నింపి ఉండేవారని.. కాని ఉద్యోగాలు భర్తీ చేయలేదని ప్రశ్నించారు. తెలంగాణలో యూనివర్సిటీల్లో టీచింగ్ స్టాఫ్ లేదని అన్నారు. ఉస్మానియా యూనివర్సిటీ ప్రతిష్ట దెబ్బతినేలా కేసీఆర్ సర్కార్ చేసిందని మండిపడ్డారు. ప్రభుత్వం వచ్చిన వెంటనే 30 వేల ఉద్యోగాలు భర్తీ చేశామని వివరించారు. గ్రూప్ వన్ నోటిఫికేషన్ వచ్చిందని, పరీక్షలు రాశారని రిజల్ట్స్ కూడా వచ్చాయని తెలిపారు. మెయిన్స్ షెడ్యూల్ కూడా ఇచ్చామని తెలిపారు. శతాబ్ది ఉత్సవాలకు కేసీఆర్‌ను ఉస్మానియాలో యూనివర్సిటీ విద్యార్థులు మాట్లాడనివ్వలేదని గుర్తుచేశారు. ఎన్నికల కంటే ముందు రెండు లక్షల ఉద్యోగాలను ఒక సంవత్సరంలో భర్తీ చేస్తామని సీఎం రేవంత్‌రెడ్డి చెప్పారని అన్నారు. పదేళ్లలో 20,000 టీచర్ ఉద్యోగాలు ఖాళీగా ఉంటే ఒక్కటి కూడా గత ప్రభుత్వం భర్తీ చేయలేదు. ఒక్క డీఎస్సీ కూడా వేయలేదు.. పక్కన ఏపీ రాష్ట్రంలో మూడు డీఎస్సీలు వేశారు. ప్రైమరీ, అప్పర్ ప్రైమరీ పాఠశాల్లో విద్యార్థులకు బీఆర్ఎస్ సర్కార్ అన్యాయం చేసింది. సర్కార్ రాగానే రేవంత్ రెడ్డి ఉద్యోగాలపై దృష్టి సారించారు. నిరుద్యోగుల కోసం 11 వేల పైచిలుకు పోస్టులతో నోటిఫికేషన్ ఇచ్చారు. హాల్ టికెట్లు కూడా విడుదల చేశారు. గత సర్కార్ పదేళ్లలో 5000 పోస్టులకు నోటిఫికేషన్ ఇచ్చి నిర్వహించలేకపోయింది. ఈ డీఎస్సీతో పాటు మరో డీఎస్సీని 9,000 తో విడుదలకు నోటిఫికేషన్ ఇస్తాం. క్వాలిటీ టీచర్స్ ఎంపిక కోసం రెండు డీఎస్సీలను నిర్వహించాలనుకుంటున్నాం అని చిన్నారెడ్డి పేర్కొన్నారు. తెలంగాణను పూర్తిగా దోచుకొని దివాలా తీయించిన బీఆర్ఎస్ నేతలు కేసీఆర్, హరీష్‌రావు, కేటీఆర్ మళ్లీ పిల్లల జీవితాలతో ఆడుకునే ప్రయత్నం చేస్తున్నారు. వాళ్ల చేతుల్లో పావులుగా మారొద్దని విజ్ఞప్తి చేస్తున్నాను. మళ్లీ విద్యార్థులను నిరుద్యోగులను వాడుకొని వదిలేస్తారు. 30 లక్షల మంది చదువుకున్న నిరుద్యోగులు లాయిమెంట్ పోర్టల్లో పేర్లు నమోదు చేసుకున్నారు. టాటా కంపెనీతో ఒప్పందం చేసుకొని 64 ఐటీఐ సెంటర్లలో అడ్వాన్స్ టెక్నాలజీ సెంటర్లు ఏర్పాటు చేయబోతున్నాం. రూ. 2000 కోట్లు ఐటీఐలకు కేటాయించాం. స్కిల్ డెవలప్మెంట్ ద్వారా ప్రభుత్వ ఉద్యోగాలు కలిపి 30 లక్షల ఉద్యోగాలు భర్తీ చేస్తాం అని చిన్నారెడ్డి తెలిపారు. ముఖ్యమంత్రి ఇంటికి పోయి ధర్నా చేయడం సరికాదని విజ్ఞప్తి చేస్తున్నాను. కోచింగ్ సెంటర్ల వాళ్లు కొంతమంది విద్యార్థులను ప్రేరేపించి ఆందోళన చేయిస్తున్నారు.

# ఇక ఆన్‌లైన్‌లో సీఎం రిలీఫ్ ఫండ్

## అమల్లోకి వచ్చిన ఆన్‌లైన్ విధానం

**ఖైరతాబాద్, ప్రజానావ:** రాష్ట్ర ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. ముఖ్యమంత్రి సహాయనిధి దరఖాస్తులను ఆన్‌లైన్ స్వీకరణకు శ్రీకారం చుట్టింది. సోమవారం నుంచి ఆన్‌లైన్‌లో దరఖాస్తులను రాష్ట్ర ప్రభుత్వం స్వీకరిస్తోంది. అందులో భాగంగా ఆన్‌లైన్ లింక్‌ను కూడా ప్రభుత్వం ఏర్పాటు చేసింది. ఇందుకోసం స్థానిక మంత్రి, ఎమ్మెల్యే, ఎంపి, ఎమ్మెల్సీలకు లాగిన్ ఐడీని ప్రభుత్వం కేటాయించింది. వారి వద్దకు వెళితే సిఎంఆర్ఎఫ్ ఆన్‌లైన్ పోర్టల్‌లో పేషెంట్ల వివరాలు నమోదు చేస్తారు. బాధితులు సమర్పించిన సర్టిఫికెట్లు సరైనవా? కాదా అనే వివరాలను తెలుసుకోవడానికి పోర్టల్‌లో ప్రత్యేక విధానాన్ని ఏర్పాటు చేశారు. తాజాగా సిఎంఆర్ఎఫ్ పారదర్శకంగా అమలు చేయాలని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి నిర్ణయించిన విషయం తెలిసిందే. ఇందుకోసం సెంటర్ ఫర్ గుడ్ గవర్నెన్స్ ఆధ్వర్యంలో వెబ్‌సైట్‌ను రూపొందించారు. గత ప్రభుత్వ హయాంలో సిఎంఆర్ఎఫ్ నిధుల మళ్లింపు నేపథ్యంలో ఈ విధానాన్ని రూపొందించారు. ఇక నుంచి ముఖ్యమంత్రి ప్రావిడెంట్ ఫండ్ దరఖాస్తులను ఈ వెబ్‌సైట్‌లోనే అప్‌లోడ్ చేయాల్సి ఉంటుంది. స్థానిక మంత్రి, ఎమ్మెల్యే, ఎంపి, ఎమ్మెల్సీలు సిఎంఆర్ఎఫ్ కోసం తమ వద్దకు వచ్చే వారి వివరాలను తీసుకుని వారి సిఫార్సు లేఖను అప్‌లోడ్ చేస్తారు. దరఖాస్తులో సంబంధిత దరఖాస్తుదారు బ్యాంకు ఖాతా నంబర్‌ను తప్పనిసరిగా నమోదు చేయనున్నారు. దరఖాస్తును అప్‌లోడ్ చేసిన తర్వాత సిఎంఆర్ఎఫ్‌కి సంబంధించిన కోడ్ ఇస్తారు. ఆ కోడ్ ఆధారంగా ఒరిజినల్ మెడికల్ బిల్లులను సెక్రటేరియట్‌కు సమర్పించాలి. నిర్ధారణ కోసం ఆన్‌లైన్ దరఖాస్తు సంబంధిత ఆసుపత్రులకు పంపిస్తారు. అన్ని వివరాలు సరిగ్గా ఉంటే, సిఎంఆర్ఎఫ్ దరఖాస్తు ఆమోదిస్తారు. అనంతరం లబ్దిదారునికి చెక్కు తయారవుతుంది. దరఖాస్తుదారు ఖాతా నంబర్ చెక్కుపై ముద్రించబడుతుంది. దీంతో చెక్ పక్కదారి పట్టకుండా జాగ్రత్తలు తీసుకుంటున్నారు. ఆ తర్వాత ప్రజాప్రతినిధులు స్వయంగా దరఖాస్తుదారులకు చెక్కులను అందజేస్తారు.

# బీఆర్ఎస్‌ను వీడిన మరో ఎమ్మెల్యే

- కాంగ్రెస్‌లో చేరిన గూడెం మహిపాల్ రెడ్డి
- కండువా కప్పి ఆహ్వానించిన సీఎం రేవంత్

**హైదరాబాద్, ప్రజానావ:** బీఆర్ఎస్‌కు మరో షాక్ తగిలింది. మరో ఎమ్మెల్యే పార్టీని వీడారు. ఆ పార్టీ పటాన్‌చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్‌రెడ్డి కాంగ్రెస్‌లో చేరారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి సమక్షంలో ఆయన పార్టీ కండువా కప్పుకొ న్నారు. ఆయనతోపాటు జహీరాబాద్ భారాస ఎంపీ అభ్యర్థి గాలి అనిల్ కూడా హస్తం గూటికి చేరారు. మహిపాల్‌రెడ్డి 2014 నుంచి వరుసగా మూడుసార్లు భారాస నుంచి గెలుపొందారు. ఇప్పటికే భారాస నుంచి కడియం శ్రీహరి, పోచారం శ్రీనివాస్‌రెడ్డి, అరికెపూడి గాంధీ, ప్రకాశ్‌గౌడ్, కాలేరు యాదయ్య, దానం నాగేందర్, తెల్లం వెంకట్రావ్, సంజయ్, కృష్ణమోహన్‌రెడ్డి కాంగ్రెస్‌లో చేరారు. మరికొం దరు ముఖ్యంగా గ్రేటర్ హైదరాబాద్ నుంచి పలువురు త్వరలో కాంగ్రెస్‌లో చేరనున్నట్టు విస్తృతంగా ప్రచారం జరుగుతోంది.

# రామసేతు వంతెన కాల్పనికం కాదు

- అది నిజమైన సేతువే
- నిర్ధారించిన ఇస్రో

**శ్రీహరికోట :** భారత్, శ్రీలంకల మధ్య రామసేతు వంతెన కాల్పనికం కాదని, నిజమేనని భారత అంతరిక్ష పరిశోధన సంస్థ (ఇస్రో) తెలిపింది. ఇస్రో శాస్త్రవేత్తలు అమెరికాకు చెందిన ఐస్‌శాట్ 2 డేటాను వినియోగించి తమిళనాడులోని ఈ వంతెనకు సంబంధించిన మ్యాప్‌ను విడుదల చేశారు. భారత్, శ్రీలంక మధ్య ఉండే ఈ వంతెన పొడవు 29 కిమీ ఉండగా, ఎత్తు సముద్ర గర్భం నుంచి 8 మీటర్లు ఉన్నట్టు నిర్ధారించారు. ఈ వంతెన తమిళనాడులోని రామేశ్వరం ద్వీపం ఆగ్నేయ దిక్కులోని ధనుష్కోడి నుంచి శ్రీలంక మన్నారు ద్వీపంలోని తల్మైమన్నార్ వాయువ్య దిశ వరకు విస్తరించి ఉంది. దీనిని సున్నపురాతితో నిర్మించినట్టు తెలుసుకున్నారు. ప్రస్తుతం ఈ సేతువు 99.98 శాతం నీటిలో మునిగి ఉందని శాస్త్రవేత్తలు పేర్కొన్నారు.



## కాశీ ఆలయంలో క్యూఆర్ కోడ్ అమలు

**ప్రవేశానికి అధికారులు ఏర్పాట్లు**

**వారణాసి, జులై15 :** ప్రఖ్యాత కాశీ విశ్వనాథ ఆలయాన్ని దర్శించే యాత్రికులకు మరింత సులభంగా ఆలయ ప్రవేశానికి అధికారులు ఏర్పాట్లు చేస్తున్నారు. ఇందులో భాగంగా క్యూఆర్ కోడ్ ఆధారిత గుర్తింపు కార్డుతో ఆలయం ఆవరణలోకి ప్రవేశం కల్పించనున్నారు. వీఐపీ దర్శనం, ప్రొటోకాల్ దర్శనం కోసం వచ్చేవారికే ఈ పద్ధతిలో ఎంట్రీ కల్పించనున్నారు. గత మార్చి నుంచి అధికారులు, ఉద్యోగులకు మాత్రమే ఈ వెసులుబాటు కల్పించగా ఇప్పుడు సాధారణ యాత్రికులకు కూడా ఈ అవకాశాన్ని విస్తరిస్తున్నారు. సౌకర్యాలను మెరుగుపరచడంలో భాగంగా పూర్తి స్థాయి డిజిటల్ సర్వీసులను అందించేందుకు ఆలయ అధికారులు సన్నాహాలు చేస్తున్నాయి. క్యూఆర్ కోడ్ ఆధారిత ఆర్ఎఫ్ఐడీ (రేడియా ఫ్రీక్వెన్సీ ఐడెంటిఫికేషన్) ద్వారా యాత్రికుల ప్రవేశానికి ఏర్పాట్లు చేస్తున్నారు. ఇందుకోసం ఆర్ఎఫ్ఐడీ మెషీన్‌ను ఆలయం వద్ద ఇప్పటికే ఏర్పాటు చేశారు. శ్రీ కాశీ విశ్వనాథుని లోగో తో ఉండే ఈ ఐడెంటిఫికేషన్ కార్డును ఆలయ యంత్రాగం జారీ చేస్తుంది. యాత్రికులు ఐడీ కార్డుపై ఉన్న క్యూఆర్ కోడ్‌ను స్కానింగ్ చేసు కుని థామ్‌లోకి ప్రవేసించవచ్చు. కార్డు స్కాన్ కాగానే ప్రవేశ ద్వారాలు ఆటోమాటిక్‌గా తెరుచు కుంటాయి. ఈ పక్రియ ప్రారంభం కాగానే ఆలయాన్ని దర్శించే ప్రతి ఒక్కరి రికార్డులను భద్రం చేసే పని ఆలయ అధికారులు తేలికవు తుంది. ఆర్ఎఫ్ఐడీ మెషీన్లను ప్రవేశద్వారం, ఎగ్జిట్ పాయింట్ల వద్ద ఏర్పాటు చేస్తుండగా, ఈ మెషీన్లు క్యూఆర్ కోడ్‌లను స్కాన్ చేసి భక్తుల రాకపోకలకు వీలుకల్పిస్తాయి.

15 మీటర్ల దూరం నుంచి మెషీన్లు ఆర్ఎఫ్ఐడీ కార్డ్‌ను రీడ్ చేస్తాయి. కార్డులో ఉద్యోగుల వ్యక్తిగత సమా చారం, యాత్రికుల పేరు, చిరు నామా, మొబైల్ నెంబర్ ఉంటాయి. రెగ్యులర్ యాత్రికులు ఏ గేటు నుంచైనా థామ్‌లోకి అడుగుపెట్ట వచ్చు. అయినప్పటికీ కాశీ ప్రయా ణికుల కోసం కాశీ గేట్‌ను నిర్మించారు.

## డ్రగ్స్ నిందితుల్లో రకుల్ ప్రీత్ సోదరుడు

**అమన్ ప్రీత్ సింగ్ సహా ఐదుగురి అరెస్ట్**

**హైదరాబాద్, ప్రజానావ:** హైదరాబాద్‌లో సోమవారం మధ్యాహ్నం జరిగిన ఆపరేషన్‌లో ఐదుగుర్ని అరెస్ట్ చేసి, వారి వద్ద నుంచి డ్రగ్స్ సీజ్ చేయడంతో పాటు నటి రకుల్ ప్రీత్ సింగ్ సోదరుడిని కూడా అదుపులోకి తీసుకున్నారు. డ్రగ్స్ తీసుకున్న వారిని సైతం పోలీసులు అదుపులోకి తీసుకుని టెస్టులు జరిపారు. వీరిలో అమన్ ప్రీత్ సింగ్ సహా ఐదుగురికి పాజిటివ్ గా తేలింది. అమన్ ప్రీత్ సింగ్ టాలీవుడ్ హీరోయిన్ రకుల్ ప్రీత్ సోదరుడు అని ఈ డ్రగ్స్ కేసు తెలంగాణలో సంచలనం రేపుతోంది. టాలీవుడ్ కు లింక్స్ ఉన్నాయా అనే కోణంలోనూ పోలీసులు దర్యాప్తు చేపట్టారు. డ్రగ్స్ గురించి తెలిసినా, ఏమైనా అనుమానం వచ్చినా 8712671111 నెంబర్ కు కాల్ చేసి సమాచారం అందించాలని ప్రజలకు సూచించారు. బాధ్యత గల పౌరులుగా వ్యవహరించి, డ్రగ్స్ లేని సమాజం కోసం పనిచేద్దామని పిలుపునిచ్చారు. ఈ కేసు వివరాలను రాజేంద్రనగర్ డీసీసీ సీహెచ్ శ్రీనివాసరావు విరీడియాకు వెల్లడిరచారు. రాజేంద్రనగర్ డీసీసీ మాట్లాడుతూ.. తెలంగాణ యాంటీ నార్కోటిక్స్ బ్యూరో, సైబరాబాద్ ఎస్వోటీ, రాజేంద్రనగర్ పరిధిలోని నార్సింగి పోలీసులు ఓ ప్లాట్‌పై రైడ్ చేశారు. డ్రగ్స్ కు సంబంధించి మొత్తం ఐదుగుర్ని అరెస్ట్ చేసినట్లు తెలిపారు. అరెస్టైన వారిలో ఇద్దరు న్యెజీరియన్లు, ఇద్దరు ఇక్కడి వారు ఉన్నారని చెప్పారు.

నిందితుల వద్ద నుంచి 199 గ్రాముల కొకైన్ సీజ్ చేసినట్లు తెలిపారు. న్యెజీరియా వాళ్ల పాస్ పోర్ట్ లతో పాటు వారి వద్ద నుంచి రెండు టూవీలర్లు, మొబైల్స్ సీజ్ చేశారు. రాకెట్ నడిపింది డివైన్ అబుకా సుజి అనే న్యెజీరియాకు చెందిన వ్యక్తి. ప్రస్తుతం ప్రధాన నిందితుడు పరారీలో ఉన్నాడు. అతడి అనుచరులు ఓనౌహ బెస్సింగ్ అలియాస్ జోనా గోమ్స్ అనే మహిళను అరెస్ట్ చేశారు. దూల్ పేటలో డ్రగ్స్ కేసులోనూ అరెస్టై బెయిల్ విరీద విడుదల్కెనట్లు తెలిపారు. ఫేక్ పాస్ పోర్ట్ తయారు చేసి డ్రగ్స్ తీసుకొచ్చింది ఈమెనె అని పోలీసులు స్పష్టం చేశారు.

## బీజేపీ, బీఆర్ఎస్ రహస్య ఒప్పందం

**కవితకు బెయిల్ కోసమేనన్న ఆది శ్రీనివాస్**

**హైదరాబాద్, ప్రజానావ:** తెలంగాణలో బీజేపీ, బీఆర్ఎస్ పార్టీలు రహస్య ఒప్పందాలకు నెమ్మదిగా తెర దించుతున్నాయని ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ విమర్శించారు. ఢిల్లీలో మాజీ మంత్రులు కేటీఆర్, హరీష్ రావు బీజేపీతో సంప్రదింపులు జరిపారని అన్నారు. కవిత బెయిల్ కోసమే బీజేపీకి బీఆర్ఎస్ నేతలు స్నేహ హస్తం అందిస్తున్నారని చెప్పారు. హరీష్ రావు ప్రజానేత అని బీజేపీ కేంద్ర మంత్రి బండి సంజయ్ డబ్బాలు కొడుతున్నారని ఎద్దేవా చేశారు. నిన్నటి దాకా హరీష్ రావుపైన దుమ్మెత్తిపోసిన బీజేపీ నేతలు ఇప్పుడు పొగుడుతున్నారని అన్నారు. హరీష్ రావును పొగడ్తలతో ముంచెత్తడం వెనుక ఆయనతో రాజీనామా చేయించి బీజేపీ తరపున పోటీ చేయించే ఆలోచన ఉన్నట్లు కని పిస్తోందని అన్నారు. అందుకే ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేసినా సిద్దిపేటలో హరీష్ రావు మళ్లీ గెలుస్తాడని బండి సంజయ్ అంటున్నారని తెలిపారు. మాజీ సీఎం కేసీఆర్ పైన ఒత్తిడి తెచ్చి బీఆర్ఎస్‌ను బీజేపీలో విలీనం చేయడానికి ప్రయత్నాలు జరుగుతున్నాయని తెలిపారు. విలీనానికి కేసీఆర్ ఒప్పుకోకపోతే హరీష్ రావును అడ్డం పెట్టుకొని బీఆర్



ఎస్‌ను చీల్చే అవకాశాలున్నాయని చెప్పారు. మహారాష్ట్రలో ఏక్ నాథ్ షిండే ప్రయోగాన్ని తెలంగాణలో బీఆర్ఎస్ పైన బీజేపీ చేస్తుందనే అనుమానాలున్నాయని అన్నారు. తెలంగాణలో కాంగ్రెస్‌ను దెబ్బతీయడం కోసమే రెండు పార్టీలు ముసుగు తీసి వస్తున్నాయని విమర్శించారు. బండి సంజయ్, హరీష్ రావు ప్రజా నేత అని చేసిన వ్యాఖ్యలను బీజేపీ ఎంపీ రఘునందన్ రావు సమర్థి స్తారా..? అని ప్రశ్నించారు. మెదక్‌లో బీజేపీ గెలుపు కోసం లోపాయికారీ ఒప్పందం జరిగినట్లు బండి సంజయ్ వ్యాఖ్యలు చూస్తుంటే అర్థమవుతుందన్నారు. బీజేపీ, బీఆర్ఎస్ ఒకటైనా తెలంగాణలో కాంగ్రెస్‌కు ఇబ్బంది లేదని ఆది శ్రీనివాస్ తెలిపారు.

# రాజ్యసభలో 20 స్థానాలు ఖాళీ

**ఈ యేడే ఎన్నికల నిర్వహణ**
**ఎగువసభలో తగ్గిన బీజేపీ బలం**



**న్యూఢిల్లీ, జులై15 :** ప్రస్తుతానికి రాజ్యసభలో మొత్తం 20 స్థానాలు ఖాళీగా ఉన్నాయి. ఇందులో 11 మంది ఎన్నికైన సభ్యుల స్థానాలు ఉన్నాయి. ఆయా స్థానాలకు ఈ ఏడాదే ఎన్నికలు జరిగే అవకాశం ఉంది. వీటిలో మహారాష్ట్ర, అసోం, బీహార్‌లలో 2, హర్యానా, రాజస్థాన్, మధ్యప్రదేశ్, తెలంగాణ, త్రిపురలలో ఒక్కొక్కటి చొప్పున ఉన్నాయి. బీజేపీ నేతృత్వంలోని కూటమి అసోం, బీహార్, రాజస్థాన్, మధ్యప్రదేశ్, త్రిపురలలో 7 సీట్లు గెలిచే అవకాశం ఉంది. ఇక మహారాష్ట్రలోనూ రెండు స్థానాలు గెలిచే ఛాన్స్ ఉంది. ఈ ఏడు స్థానాలు, నామినేటెడ్ సభ్యులకు తోడు వైసీపీ మద్దతు ఇస్తే ఎన్డీయే కూటమి బిల్లులను గట్టెక్కించుకోగలుగుతుంది. ప్రస్తుత రాజ్యసభలో మొత్తం సభ్యుల సంఖ్య 225గా ఉంది. కాంగ్రెస్ నేతృత్వంలోని ఇండియా బలం 87గా ఉంది. కాంగ్రెస్‌కు 26, తృణమూల్ కాంగ్రెస్‌కు 13, ఆమ్ ఆద్మీ పార్టీ, డీఎంకే పార్టీలకు చెరో 10 మంది చొప్పున రాజ్యసభ ఎంపీలు ఉన్నారు. ఇక ఎన్డీయే, ఇండియా కూటములలో లేని బీఆర్ఎస్ వద్ద నలుగురు, పలువురు స్వతంత్రులు ఉన్నారు. ఎన్డీయే పార్టీలైన టీడీపీ, జేడీయూలతో కలిసి కేంద్రంలో ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసిన బీజేపీ బలం రాజ్యసభ లోనూ తగ్గింది. నామినేటెడ్ ఎంపీలైన రాకేశ్ సిన్హా, రామ్ షకల్, సోనాల్ మాన్‌సింగ్, మహేశ్ జెఠ్మలానీల పదవీకాలం శనివారంతో పూర్తయింది. అధికార పార్టీ సలహా మేరకు ఈ నలుగురిని రాష్ట్రపతి ద్రౌపతి ముర్ము రాజ్యసభకు నామినేట్ చేశారు. ఆ నలుగురు ప్రధాని మోదీ సారథ్యంలోని ప్రభుత్వానికి మద్దతుగా నిలిచారు. శనివారంతో వీరి పదవీకాలం ముగిసిపోవడంతో రాజ్యసభలో బీజేపీ ఎంపీల సంఖ్యాబలం 86కి పడిపోయింది. పర్యవసానంగా మొత్తం 245 మంది సభ్యులు ఉన్న రాజ్యసభలో ఎన్డీయే కూటమి సంఖ్యాబలం 101కి పడిపోయింది. రాజ్యసభ మెజారిటీ మార్క్ 113 కంటే ఎన్డీయే ఎంపీల సంఖ్య ఇంకా తక్కువగానే ఉంది. ఎగువ సభలో సంఖ్యాబలం తగ్గడంతో అధికార ఎన్డీయే కూటమి బిల్లులను ఆమోదం కోసం ఇతర పార్టీలపై ఆధారపడాల్సి ఉంటుంది. తమిళనాడులోని అన్నాడీఎంకే, ఆంధ్రప్రదేశ్‌లోని వైఎస్సార్‌సీపీ వంటి పార్టీలను ఆశ్రయించాల్సి ఉంటుందని రాజకీయ నిపుణులు విశ్లేషిస్తున్నారు. వైఎస్సార్‌సీపీ వద్ద 11, అన్నాడీఎంకే వద్ద 4 మంది సభ్యులు ఉన్నారు. ఎన్నికల సమయంలో టీడీపీ-జనసేనతో బీజేపీ కలవడంతో వైసీపీ దూరమైనప్పటికీ మళ్లీ ఆ పార్టీని బీజేపీ సంప్రదించాల్సిన పరిస్థితి రావొచ్చని అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. గతంలో కూడా వైసీపీ ఇదే పనిచేసింది. బీజేపీ ప్రభుత్వానికి అనేక బిల్లుల విషయంలో మద్దతు తెలిపింది.

కాబట్టి మరోసారి బిల్లుల విషయం లో వైసీపీని బీజేపీ సంప్రదించే అవకాశాలు పుష్కలంగా ఉన్నాయని రాజకీయ వర్గాలు విశ్లేషిస్తున్నాయి. ఒడిశా మాజీ ముఖ్యమంత్రి నవీన్ పట్నాయక్ సారథ్యంలోని బీజేపీ కూడా గతంలో ఇదే విధంగా బీజేపీకి మద్దతు ఇచ్చింది. అయితే రాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల్లో బీజేపీ చేతిలోనే ఆ పార్టీ ఓడిపోయింది. కాబట్టి ఇప్పుడు బీజేపీకి బీజేడీ సభ్యులు మద్దతు ఇవ్వడం సందేహమేనని చెప్పాలి. బీజేడీ వద్ద 9 మంది రాజ్యసభ ఎంపీలు ఉన్నారు.

## రేషన్ కార్డు ఆధారంగా రైతు రుణమాఫీ

**మార్గదర్శకాలు విడుదల**



**ఖైరతాబాద్, ప్రజానావ:** పంటల రుణమాఫీకి తెలంగాణ ప్రభుత్వం మార్గదర్శకాలు విడుదల చేసింది. కుటుంబానికి రూ. 2లక్షల వరకు రుణమాఫీ వర్తిస్తుందని వ్యవసాయశాఖ స్పష్టం చేసింది. 2018 డిసెంబర్ 12 నుంచి 2023 డిసెంబర్ 13 వరకు తీసుకున్న పంట రుణాల బకాయిలకు మాత్రమే ఈ రుణమాఫీ వర్తిస్తుందని, రైతు కుటుంబం గుర్తింపునకు రేషన్‌కార్డు ప్రామాణికమని తెలిపింది. పంట రుణమాఫీ కోసం ప్రత్యేక వెబ్ పోర్టల్ ఏర్పాటు చేయనున్నారు. రుణమాఫీ నగదు నేరుగా లబ్దిదారుల రుణఖాతాల్లోనే జమకానుంది. ఆరోహణ క్రమంలో రుణమాఫీ సొమ్ము విడుదల చేస్తారు. ఎస్‌హెచ్‌జీ, జేఎల్‌జీ, ఆర్ఎంజీ, ఎల్ఈసీఎస్ రుణాలకు, రీషెడ్యూల్ చేసిన రుణాలకు మాఫీ వర్తించదు. రుణమాఫీపై రైతుల సందేహాలు తీర్చేందుకు ప్రత్యేక విభాగం ఏర్పాటు చేయనున్నట్లు ప్రభుత్వం పేర్కొంది. రైతు సమస్యలు ఉంటే 30 రోజుల్లో పరిష్కారించాలని సంబంధిత అధికారులకు ఆదేశాలు జారీ చేసింది. మరిన్ని వివరాలకు వెబ్ పోర్టల్ చూడొచ్చు. లేదా మండల సహాయ కేంద్రాలను సంప్రదించవచ్చని తెలిపింది. అన్ని వాణిజ్య బ్యాంకులు, గ్రావిరీణ బ్యాంకులు, జిల్లా సహకార బ్యాంకుల నుంచి రైతులు ఈ కాలంలో రుణాలు తీసుకుంటే వారికి కూడా రుణమాఫీ వర్తించనుంది. వ్యవసాయశాఖ కమిషనర్, సంచాలకులు (డీఓఏ) పంట రుణమాఫీ 2024 పథకాన్ని అమలు చేస్తారు. హైదరాబాద్‌లో గల నేషనల్ ఇన్ఫర్మేటిక్స్ సెంటర్ (ఎన్ఐసీ) ఈ పథకానికి భాగస్వామిగా ఉంటుంది. వ్యవసాయశాఖ సంచాలకులు, ఎన్ఐసీ కలిసి ఐటి పోర్టల్ నిర్వహిస్తారు. ఆ పోర్టల్‌లో ప్రతి రైతు కుటుంబానికి సంబంధించిన లోన్ అకౌంట్ డేటా సేకరణ, డేటా వాలిడేషన్, అర్హత మొత్తాన్ని నిర్ణయించడానికి సౌకర్యం ఉంటుంది. ఐటి పోర్టల్ ఆర్థికశాఖ నిర్వహించే ఐఎఫ్ఎంఐఎస్ పోర్టల్‌కి బిల్లులు సమర్పించడం, పథకానికి సంబంధించిన భాగస్వాములతో సమాచారం పంచుకోవడం, రైతులు ఇచ్చే ఫిర్యాదుల పరిష్కారానికి ప్రత్యేకమైన మాడ్యూల్స్ ఉంటాయి. పథకం అమలు కోసం ప్రతి బ్యాంకులో ఒక అధికారిని బ్యాంకు నోడల్ అధికారిగా (బీఎస్) నియమిస్తారు. బ్యాంకు నోడల్ అధికారి బ్యాంకులకు వ్యవసాయశాఖ సంచాలకులు, ఎన్ఐసీ మధ్య సమన్వయకర్తగా వ్యవహరిస్తారు. బ్యాంక్ నోడల్ అధికారులు తమ సంబంధిత బ్యాంక్ యొక్క పంట రుణాల డేటాను డిజిటల్ సంతకం చేయాల్సి ఉంటుంది.

## మృత్యువులా దూసుకొచ్చిన లారీ

- ప్రాణాలు కోల్పోయిన చిన్నారి
- గాయాలతో బయటపడ్డ తల్లి

**తిరుపతి, ప్రజానావ:** మృత్యువులా దూసుకొచ్చిన లారీ ఓ కుటుంబాన్ని చిన్నాభిన్నం చేసింది. తన భర్త కోసం ఇద్దరు పిల్లలతో ఎదురుచూస్తున్న ఓ మహిళపై వేగంగా వెళ్లింది. ఈ ప్రమాదంలో లారీ చక్రాల కింద నలిగి తల్లీకూతుళ్లు మరణించగా.. నాలుగేళ్ల కుమారుడు చావుబతుకుల మధ్య ఆస్పత్రి లో కొట్టుమిట్టాడుతున్నాడు. ఈ విషాద ఘటన ఏపీలోని తిరుపతి జిల్లా ఏర్పేడు మండలం ఆమ దూరులో చోటు చేసుకుంది. వివరాల్లోకి వెళ్తే.. ఎస్సీ కాలనీకి చెందిన శారద దంపతులకు గురు కార్తిక్ (4), గురు వైష్ణవి (2) సంతానం. ఇద్దరు పిల్లలతో శారద శనివారం తన బంధువుల ఇంటికి వెళ్లింది. ఆదివారం సాయంత్రం తిరిగి తమ ఇంటి కి బయల్దేరింది. రామానుజపల్లి క్రాస్ రోడ్డు వద్ద దిగిన శారద తన భర్తకు కాల్ చేసింది. భర్త వచ్చేందుకు కాస్త సమయం అవుతుందని పిల్లలతో కలిసి రోడ్డు పక్కన కూర్చుంది. అదే సమయంలో విజయవాడ నుంచి చెన్నైకి వెళ్తున్న ఓ లారీ అతివే గం కారణంగా అదుపు తప్పి వారిపైకి దూసుకొ చ్చింది. ఈ ప్రమాదంలో రెండేళ్ల చిన్నారి వైష్ణవి అక్కడికక్కడే మరణించింది. శారద లారీ చక్రాల మధ్యలో ఇరుక్కుపోయింది. అదే సమయానికి అక్క డికి వచ్చిన భర్త జరిగిన ఘోరం చూసి దిగ్భ్రాంతికి గురయ్యాడు. వెంటనే పోలీసులకు సమాచారం అందించాడు. దగ్గరలోని టోల్‌ప÷-లాజా సిబ్బం ది ప్రమాదం గురించి తెలిసి అక్కడి వచ్చారు. జాకీల సాయంతో లారీ టైర్లు పైకి లేపి శారదను బయటకు తీశారు. తీవ్రంగా గాయపడిన శారదతో పాటు కార్తిక్‌ను శ్రీకాళహస్తి ఆస్పత్రికి తరలించా రు. అయితే ఆస్పత్రికి తరలిస్తుండగా మార్గమధ్య లోనే శారద కూడా మరణించింది. ఈ ఘటనపై పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

## బీఆర్ఎస్ ఎమ్మెల్యేల హక్కులకు భంగం

**హైదరాబాద్, ప్రజానావ:** కాంగ్రెస్ అధికారంలోకి వచ్చినప్పటి నుంచి భారాస ఎమ్మెల్యేల హక్కులను కాలరాసే విధంగా కొత్త సంస్కృతిని తీసుకొచ్చిందని, కావాలనే విపక్ష ఎమ్మెల్యేల హక్కులకు భంగం కలిగిస్తోందని భారాస నేత కేటీఆర్ ఆక్షేపించారు. ప్రోటోకాల్ ఉల్లంఘటనలకు సంబంధించి ఆయన అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్‌కుమార్‌కు లేఖ రాశారు. ప్రతి సందర్భంలో ప్రోటోకాల్ ఉల్లంఘనలకు పాల్పడుతూ రాజ్యాంగ విరుద్ధంగా వ్యవహరించడం కాంగ్రెస్ ప్రభుత్వానికి అలవాటుగా మారిందని పేర్కొన్నారు. ప్రజలు ఎన్నుకొన్న ఎమ్మెల్యేలకు స్థానిక నియోజకవర్గంలో జరిగే ఏ పనికి సంబంధించ్కెనా ప్రోటోకాల్ ఉంటుంది. కాంగ్రెస్ నాయకులుకావాలని భారాస ఎమ్మెల్యేలను అవమానించే లా ప్రోటోకాల్ ఉల్లంఘనలకు పాల్పడుతున్నారు. ప్రభుత్వం సంక్షేమ పథకాలకు సంబంధించి లబ్దిదారులకు అందించాల్సిన చెక్కులను స్థానిక ఎమ్మెల్యేలను కాదని, కాంగ్రెస్ నాయకులే పంపిణీ చేస్తున్నారు. హుజూరాబాద్, మహేశ్వరం, అసిఫాబాద్ సహా భారాస ఎమ్మెల్యేలు ఉన్న చాలా నియోజకవర్గాల్లో ఇలాగే జరుగుతోంది. శాసనసభ్యుల హక్కులు, వారికి ప్రోటోకాల్ పరిరక్షణ, గౌరవానికి భంగం కలగకుండా చూసుకోవాల్సిన బాధ్యత శాసనసభాపతిదే అని లేఖలో కేటీఆర్ పేర్కొన్నారు. ఎమ్మెల్యేల హక్కుల రక్షణ విషయంలో సభాపతి అధికారాలను వినియోగించి చర్యలు తీసుకోవాలని స్పీకర్‌ను కోరారు. ఈ మేరకు వెంటనే సీఎస్ సహా అన్ని జిల్లా కలెక్టర్లకు ఆదేశాలు జారీ చేయాలని విజ్ఞప్తి చేశారు. 'మూడు సార్లు మంత్రి, ఐదు సార్లు ఎమ్మెల్యే అయిన మహిళా ప్రజాప్రతినిధికి ఇందిరమ్మ రాజ్యంలో గౌరవం లేదా? ప్రజలు గెలిపించిన నాయకులకు విలువ లేదా?' అని భారాస ఎమ్మెల్యే హరీశ్‌రావు ప్రభుత్వాన్ని ప్రశ్నించారు.

మహేశ్వరం ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డిని విస్మరించి.. కాంగ్రెస్ అభ్యర్థి గా పోటీ చేసి, మూడోస్థానానికి పరిమితమైన కిచ్చెన్నగారి లక్ష్మారెడ్డికి అధికార యంత్రాంగం సెల్యూట్ కొట్టడం ఏంటని మండిపడ్డారు. ప్రభుత్వ కార్యక్రమాలు, సమావేశాల్లో ప్రజాప్రతినిధులకు ప్రోటోకాల్ పాటించడం లేదని, ఎన్నిసార్లు ఫిర్యాదు చేసినా పట్టించుకోవడం లేదన్నారు. ప్రభుత్వ తీరును తీవ్రంగా ఖండించిన ఆయన.. స్పీకర్ వెంటనే చర్యలు తీసుకోవాలని కోరారు.

## ఆభరణాల తరలింపునకు మరో రోజు నిర్ణయం

**పూరీ :** ఒడిశాలోని విశ్వప్రసిద్ధ శ్రీక్షేత్రంలో పూరీ జగన్నాథుని రత్న భాండాగారాన్ని అధికారులు ఆదివారం తెరిచారు. యావత్ దేశం ఉత్కంఠగా ఎదురుచూస్తోన్న వేళ 46 ఏళ్ల సుదీర్ఘ విరామం తర్వాత ఆలయంలోని రహస్య గది తలుపులు మెజిస్ట్రేట్ సమక్షంలో తెరిచారు. ఈ సందర్భంగా స్వామివారికి చెందిన విలువైన వస్తువుల్ని లెక్కించేందుకు 11మందితో ఏర్పాటు చేసిన బృందానికి సారథ్యం వహిస్తున్న ఒడిశా హైకోర్టు విశ్రాంత జడ్జి జస్టిస్ బిశ్వనాథ్ రథ్ మాట్లాడారు. మేజిస్ట్రేట్ సమక్షంలో గది తాళాలు పగలగొట్టిన తర్వాత తమ బృందం గదిలోకి ప్రవేశించిందని తెలిపారు. ఆ 'రహస్య గది' లోపల భాండాగారానికి పాములు కాపలాగా ఉన్నాయంటూ పెద్ద ఎత్తున జరిగిన ప్రచారాన్ని ఆయన తోసిపుచ్చారు. తమ బృందంలో ఏడెనిమిది మంది ఆలయ మేనేజ్‌మెంట్ సభ్యులు ఉన్నారని.. వీరంతా బహుడా యాత్ర సన్నహాల్లో బిజీగా ఉన్నందున తనిఖీలకు, ఆభరణాల తరలింపునకు తగిన సమయం లభించలేదని చెప్పారు. అందువల్ల దేవతామూర్తుల ఆభరణాలు, విలువైన రత్నాలను తరలింపునకు మరో తేదీని నిర్ణయిస్తామని తెలిపారు. శ్రీ జగన్నాథ్ ఆలయం పాలనాధికారి అరవింద పాఢ మాట్లాడుతూ.. అవుటర్ ట్రెజరీలో భద్రపరిచిన ఆభరణాలను ఆలయం ప్రాంగణం లోపల తాత్కాలికంగా ఏర్పాటు చేసిన స్ట్రాంగ్ రూమ్‌కు తరలించినట్లు చెప్పారు. ఆ తర్వాత దీనికి మెజిస్ట్రేట్ సమక్షంలో సీలు వేసినట్లు వెల్లడిరచారు. ఇదిలా ఉండగా.. పెంచిన తల్లి సన్నిధిలో జగన్నాథుని లీలలు ఆదివారంతో ముగియడంతో సోమవారం బలభద్ర, సుభద్ర, సుదర్శనులతో కలిసి స్వామి శ్రీ క్షేత్రానికి బయల్దేరారు. నందిఘోష్, తాళధ్వజ, దర్పదళన్ రథాలపై చేరుకోనున్నారు.



# అంతర్ రాష్ట్ర దొంగల ముఠా అరెస్ట్

**•నిందితులపై పలు జిల్లాల్లో 17 కేసులు •రాజన్న సిరిసిల్ల ఎస్పీ అఖిల్ మహాజన్**



**సిరిసిల్ల, ప్రజానావ:** దేవాలయాల్లో వరుసగా దొంగతనాలకు పాల్పడుతున్న అంతర్ రాష్ట్ర దొంగల ముఠాను అరెస్టు చేసినట్లు ఎస్పీ అఖిల్ మహా జన్ పేర్కొన్నారు. నిందితులపై రాజన్న సిరిసిల్ల, జగిత్యాల, కరీంనగర్, సిద్దిపేట జిల్లాల్లో 17 కేసులున్నాయన్నారు. వీరి వద్ద నుంచి 8 తు లాల బంగారు అభరణాలు, రెండు తులాల వెం డి ఆభరణాలు, ఒక ద్విచక్ర వాహనం, ఇనుప రాడ్, రెండు మొబైల్ ఫోన్స్ స్వాధీనం చేసుకు న్నట్లు చెప్పారు. సోమవారం జిల్లా పోలీస్ కార్యా లయంలో ఏర్పాటు చేసిన మీడియా సమా వేశంలో ఎస్పీ వివరాలు వెల్లడించారు. వేము లవాడ రూరల్ మండలం ఫాజుల్‌నగర్‌లో ఉంటున్న హుస్నాబాద్‌కి చెందిన శివరాత్రి సంపత్ బావుల్లో పూడికతీత పనులు చేసుకుంటూ జీవ నం కొనసాగిస్తున్నాడు. ఎలాగైనా డబ్బు సంపా దించుకోవాలనే అత్యాశతో ఈ ఏడాది మే నెలలో ముస్తాబద్ మండలం చిప్పలపల్లి గ్రామం లోని పెద్దమ్మ గుడిలో చోరీ చేసి అమ్మవారి బం గారు పుస్తెలు, వెండి మట్టెలను దొంగిలించాడు. ఆ తర్వాతి రోజే ఇల్లంతకుంట మండలం పెద్ద లింగాపూర్ గ్రామ శివారులోని గొర్ల షెడ్డు నుంచి రెండు గొర్లను దొంగిలించాడు. గతంలో తనతో పనిచేసిన వేములవాడ పట్టణం అగ్రహారానికి చెందిన అల్లిపు పరుశురాం కావడంతో సంపత్ తన దొంగతనాల గురించి చెప్పడంతో ఇకనుంచి కలిసి దొంగతనాలు చేద్దామని ఇద్దరు నిర్ణయించుకున్నారు. ఈ క్రమంలో వీరిద్దరూ కలిసి చందుర్తి డ్యామ్ వద్ద ఉన్న దుర్గమ్మ ఆలయం, హుస్నాబాద్ మండలం మాలపల్లి గ్రామంలో బైక్, కొడిమ్యాల మండలం తిప్పయ్య పల్లి గ్రామంలో పెద్దమ్మ ఆలయం, బోయిన్‌పల్లి మండలం జగ్గారావుపల్లిలోని పెద్దమ్మ ఆలయం, వేములవాడ రూరల్ మండలం వట్టెంల గ్రామంలోని పెద్దమ్మ ఆలయం, టెక్స్‌టైల్ పార్కులోని పెద్దమ్మ ఆలయం, ఇల్లంతకుంట వంతడుపుల గ్రామంలోని ఎల్లమ్మ ఆలయం, బోయిన్‌పల్లి మండలం మల్లాపూర్ వద్ద సీతారామ ఆంజనేయ స్వామి ఆలయం, వేములవాడ చెక్కపల్లిలోని పెద్దమ్మ ఆలయం, కరీంనగర్ రోడ్‌లో గల ఓద్యారం గుట్టపై గల రామాలయం, అల్లునూర్‌లోని ఎల్లమ్మ ఆలయం, వట్టెంల గ్రామంలోని ఎల్లమ్మ ఆలయం, నల్లగొండ లక్ష్మీనరసింహస్వామి ఆలయాల్లో దొంగతనాలకు పాల్పడ్డారు. సిరిసిల్ల డీఎస్పీ ఆధ్వర్యంలో రూరల్ సీఐ మొగిలి, ఎస్ఐ శ్రీకాంత్ సిబ్బందితో ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేసి దర్యాప్తు చేపట్టగా సోమవారం ఉదయం పొత్తూరు బ్రిడ్జి వద్ద నిందితులను అదుపులోకి తీసుకున్నారు. వీరివద్ద నుంచి దొంగతనాలకు వినియోగించిన ఇనుప రాడ్, బైక్, మొబైల్ ఫోన్లు, 8 తులాల బంగారు ఆభరణాలు, 2 తులాల వెండి ఆభరణాలు స్వాధీనం చేసుకొని రిమాండ్‌కు తరలించినట్లు ఎస్పీ వివరించారు. నిందితులపై రాజన్న సిరిసిల్ల జిల్లాలో 12 కేసులు, జగిత్యాల జిల్లాలో 2 కేసులు, కరీంనగర్‌లో 2 కేసులు, సిద్దిపేట జిల్లాలో 1 కేసులు ఉందని చెప్పారు. ఆయా జిల్లాల్లో దేవాలయాల్లో వరుస దొంగతలకు పాల్పడుతున్న అంతర్ రాష్ట్ర దొంగలను పట్టుకోవడంలో చాకచక్యంగా వ్యవహరించిన రూరల్ సీఐ మొగిలి, ఎస్ఐ శ్రీకాంత్, హెడ్ కానిస్టేబుళ్లు సత్యనారాయణ, మధు, చంద్రశేఖర్‌లను ఎస్పీ అభినందించారు. ఈ సమావేశంలో డీఎస్పీ చంద్రశేఖర్ రెడ్డి, సీఐ మొగిలి, ఎస్ఐ శ్రీకాంత్ సిబ్బంది పాల్గొన్నారు.

# మత్తు పదార్థాలను విక్రయిస్తే కఠిన చర్యలు

**•వేములవాడ టౌన్ సీఐ వీరప్రసాద్ •పోలీస్ జాగిలాలతో దుకాణాల్లో తనిఖీ**



**వేములవాడ, ప్రజానావ:** మత్తు పదార్థాలను కలిగి ఉన్నా, విక్రయించినా కఠిన చర్యలు ఉంటాయని వేములవాడ టౌన్ సీఐ వీరప్రసాద్ హెచ్చరించారు. సోమవారం జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ఆదేశాల మేరకు నార్కోటిక్స్ విభాగంలో ప్రత్యేక శిక్షణ పొందిన పోలీస్ జాగిలాలతో పట్టణ పరిధిలోని బస్టాండ్, పాన్ షాప్‌లు, కిరాణ షాపుల్లో తనిఖీలు చేపట్టారు. ఈ సందర్భంగా సీఐ మాట్లాడుతూ యువత భవిష్యత్తును నాశనం చేస్తున్న నిషేధిత గంజాయిని రవాణా చేసే వ్యక్తులను పట్టుకునేందుకు వాహన తనిఖీలతో పాటు పోలీస్ జాగిలాల సహాయంతో తనిఖీలు చేస్తున్నట్లు చెప్పారు. జిల్లాలో మత్తు పదార్థాల నిర్మూలానే లక్ష్యంగా పోలీస్ శాఖ పని చేస్తుందని, విన్నూత కార్యక్రమాల ద్వారా ప్రజలకి మత్తు పదార్థాలతో కలిగే అనార్థాలపై అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. ఎవరివద్దనైనా గంజాయి, మత్తు పదార్థాలు కలిగి ఉన్నా, విక్రయించినా డయల్ 100కు లేదా దగ్గరలో ఉన్న పోలీస్ స్టేషన్‌లో సమాచారం అందించాలని సూచించారు. సమాచారం ఇచ్చిన వారి వివరాలను గోప్యంగా ఉంచుతామని తెలిపారు.

# ఫోర్ వీలర్స్ యూనియన్ నూతన కార్యవర్గం



**వేములవాడ, ప్రజానావ:** రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ పట్టణ ఫోర్ వీలర్స్ యూనియన్ నూతన కార్యవర్గాన్ని సోమవారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా వాసాల మధు, గౌరవాధ్యక్షులుగా బొడిగే శేఖర్, ముద్రకోల శ్రీనివాస్, ఉపాధ్యక్షుడిగా వెంగళ వెంకటేశం, కోశాధికారిగా కొక్కుల భాను, కార్యదర్శిగా వకీల్, సహాయ కార్యదర్శిగా బత్తుల భాస్కర్, సలహాదారులుగా పోచంపల్లి రాజు, శ్రీధర్, మొగిలి లక్మణ్, దివ్యకాంత్, గొట్టం కృష్ణ, ప్రచార కార్యదర్శిగా అంతగిరి వెంకటేశ్ ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా నూతన కార్యవర్గాన్ని పలువురు అభినందించారు.



# జనాభాకు అనుగుణంగా వసతులు

- అభివృద్ధి పనులకు ఎన్ని నిధులైనా ఇస్తాం
- నీటి సరఫరా పథకానికి శంకుస్థాపన
- ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్



**వేములవాడ, ప్రజానావ:** వేములవాడ పట్టణ జనాభాకు అనుగుణంగా వసతులు కల్పిస్తామని ప్రభుత్వ విప్ వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ తెలిపారు. అమృత్ 2.0 లో భాగంగా వేములవాడ మున్సిపల్ పరిధిలోని 15 వ వార్డులోని బాలానగర్లో రూ. 14 కోట్ల నిధులతో నీటి సరఫరా పథకానికి ప్రభుత్వ విప్ వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్, కలెక్టర్ సందీప్ కుమార్ ఝా, మున్సిపల్ చైర్‌పర్సన్ మాధవితో కలిసి సోమవారం శంకుస్థాపన చేశారు. 8 లక్షల లీటర్ల సామర్థ్యం గల వాటర్‌హౌనిర్మాణ పనులకు శ్రీకారం చుట్టారు. అనంతరం ప్రభుత్వ విప్ మాట్లాడారు. వేములవాడ పట్టణంలో ప్రజలకు తాగునీటి వసతి కల్పించేందుకు ఎన్ని నిధులైనా ఇవ్వడానికి సిద్ధమని ప్రకటించారు. హౌనియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తామని ప్రకటించారు. సాగు, తాగునీరు, విద్య, వైద్యం అందించడం ప్రభుత్వ బాధ్యతని స్పష్టం చేశారు. శ్రీపాద ఎల్లంపల్లి ప్రాజెక్ట్ ద్వారా 2005 లో అప్పటి ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్ రెడ్డి రూ. 1731 కోట్లతో ప్రాజెక్టుకు శంకుస్థాపన చేశారని గుర్తుచేశారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో రాజేశ్వర్, మున్సిపల్ కమిషనర్ అన్వేష్, తహసీల్దార్ మహేశ్, మున్సిపల్ వైస్ చైర్మెన్ బింగి మహేశ్, స్థానిక ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# బాధితులకు సత్వర న్యాయం చేసేందుకే గ్రీవెన్స్ డే

**రాజన్న సిరిసిల్ల ఎస్పీ అఖిల్ మహాజన్**

**సిరిసిల్ల, ప్రజానావ:** ప్రజల వద్ద నుంచి పిర్యాదులు స్వీకరించి, ప్రతి పిర్యాదుపై స్పందించి బాధితులకు సత్వర న్యాయం అందించే విధంగా జిల్లా పోలీస్ కార్యాలయంలో గ్రీవెన్స్ డే కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు ఎస్పీ అఖిల్ మహాజన్ పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సోమవారం నిర్వహించిన గ్రీవెన్స్ డే కార్యక్రమనికి జిల్లాలోని వివిధ ప్రాంతాల అర్జీదారుల నుంచి వచ్చిన 14 ఫిర్యాదులను స్వీకరించి ఆయా పోలీస్ స్టేషన్ల అధికారులకు ఫోన్ చేసి బాధితుల సమస్యలను చట్టపరంగా పరిష్కరించాలని ఆదేశించారు. భూ తగాదాలు, ఆస్తి తగాదాల విషయంలో చట్ట ప్రకారం, నిబంధనలకు అనుగుణంగా నడుచుకుంటూ బాధితులకు న్యాయం అందించే విధంగా చూడాలని సూచించారు. గ్రీవెన్స్ డే ఫిర్యాదులు ఏ మేరకు పరిష్కారమయ్యాయో ఎప్పటికప్పుడు సమీక్షించుకుంటూ ప్రజలకు మరింత సమర్థవంతంగా సేవలందిస్తున్నామన్నారు. ఫ్రెండ్లీ పోలీసింగ్ నిర్వహిస్తూనే అసాంఘిక శక్తులు, నేరస్థుల పట్ల కఠిన వైఖరి అవలంబిస్తూ శాంతి భద్రతల సమస్య తలెత్తకుండా చూస్తామన్నారు. గ్రీవెన్స్ డే ద్వారా ప్రజలు నేరుగా తమ సమస్యలను అధికారుల దృష్టికి తీసుకురావడం ద్వారా సాధ్యమైనంత త్వరగా వాటిని పరిష్కరించేలా చూస్తామని ఎస్పీ తెలిపారు.



# అర్జీలను సకాలంలో పరిష్కరించాలి

**రాజన్న సిరిసిల్ల కలెక్టర్ సందీప్ కుమార్ ఝా**

**సిరిసిల్ల, ప్రజానావ:** ప్రజావాణికి వచ్చే అర్జీలను సకాలంలో పరిష్కరించాలని కలెక్టర్ సందీప్ కుమార్ ఝా ఆదేశించారు. జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలోని ఆడిటోరియంలో ప్రజల నుంచి కలెక్టర్ సందీప్ కుమార్ ఝా, అదనపు కలెక్టర్ ఖీమ్యా నాయక్‌తో కలిసి దరఖాస్తులు స్వీకరించారు. అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ రెవెన్యూ 73, సర్వే కార్యాలయం 5, డీసీఎస్ఓ కార్యాలయం 7, సిరిసిల్ల మున్సిపల్ కార్యాలయం 23, డీడబ్ల్యూఓ కార్యాలయం 4, ఉపాధి కల్పన కార్యాలయం 6, ఎస్డీసీ కార్యాలయం 2, ఎంపీడీవో కార్యాలయం కోనరావుపేట 2, ఎంపీడీవో కార్యాలయం తంగళ్లపల్లి 4, మిషన్ భగీరథ ఇంట్ర 2, ఎక్సైజ్ 1, డీపీఓ 4, ఎంపీడీవో చందుర్తి 1 , పోలీస్ శాఖ మూడు, విద్యాశాఖ 5, డీసీఓ రెండు, డీఆర్డీఓ 1, సెస్ 2, మున్సిపల్ కమిషనర్ వేములవాడ 2, పశు సంవర్ధక శాఖకు సంబంధించి ఒక ఆర్జీ వచ్చినట్లు పేర్కొన్నారు. ఆయా శాఖల జిల్లా ఉన్నతాధికారులు అర్జీలను పరిశీలించి సకాలంలో పరిష్కరించాలని కలెక్టర్ ఆదేశించారు.



# మల్యాలలో 'అమ్మ మాట అంగన్వాడీ బాట'

**చందుర్తి, ప్రజానావ:** రాజన్న సిరిసిల్ల జిల్లా చందుర్తి మండలం మల్యాల గ్రామంలో ఐసీడీఎస్ ఆధ్వర్యంలో సోమవారం అమ్మ మాట అంగన్వాడీ బాట కార్యక్రమాన్ని నిర్వహించారు. సూపర్‌వైజర్ శంకరమ్మ, ప్రధానోపాధ్యాయుడు శరత్ చంద్ర అంగన్వాడీ పాఠశాలకు కొత్త పాఠ్యప్రణాళికతోపాటు పిల్లలకు ఆటా పాటలు, కథలతో సులభతరం అర్థమయ్యేలా బోధనా పద్ధతి రూపొందించారు. అంతకుముందు ఇంటింటికీ వెళ్లి అంగన్వాడీ పాఠశాలపై అవగాహన కల్పించారు. సూపర్‌వైజర్ ఆధ్వర్యంలో అంగన్వాడీ ల్లో కల్పిస్తున్న సేవలను వివరించారు. సిబ్బంది, అంగన్వాడీ టీచర్లు తదితరులు పాల్గొన్నారు.

### కాంగ్రెస్ ప్రభుత్వంలోనే

# గౌడన్నలకు సమున్నత గౌరవం

**వనపర్తి మార్కెట్ కమిటీ చైర్మన్ శ్రీనివాస్ గౌడు**

**వనపర్తి, ప్రజానావ:** కాంగ్రెస్ ప్రభుత్వంలో గౌడన్నలకు సమున్నత గౌరవం దక్కుతుందని వనపర్తి మార్కెట్ కమిటీ ఛైర్మన్ బండారు శ్రీని వాస్ గౌడు సోమవారం ఒక ప్రకటనలో తెలిపా రు. ఆదివారం హైదరాబాద్ లష్కర్ గూడలో గౌడ సంఘానికి కాటమయ్య సేఫ్టీ కిట్లు పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్న ముఖ్యమంత్రి గౌడ కుల స్తులను గౌరవిస్తూ పలు మంత్రి , ఇతర క్యాబినె ట్ పదవులే కాకుండా కార్పొరేషన్ పదవులు కూడా ఇస్తున్నామని చెప్పడం గర్వంగా ఉంటుం ద న్నారు. ఇది తెలంగాణ రాష్ట్రంలోని గౌడ కులస్తులకు గర్వకారణంగా భావిస్తున్నామన్నా రు. అంతేకాకుండా రియల్ ఎస్టేట్ వల్ల ఈత చెట్లు, తాటి చెట్లు ధ్వంసం కావడంతో గౌడ కులస్తులకు చేతి వృత్తి పని నిలిచిపోయిందని, దానికి ప్రత్యామ్నాయంగా ప్రభుత్వ భూముల లో,గుట్టలలో ఈత చెట్లు పెంచాలని ప్రభుత్వాన్ని ఆదేశించడం హర్షిస్తున్నామ న్నారు. సీఎం రేవంత్ రెడ్డికి జిల్లా గౌడ సంఘం తరపున కృత జ్ఞతలు తెలుపుతు న్నామని ఆయన పేర్కొన్నారు. ఎమ్మెల్యే తూడి మేఘ రెడ్డి సిఫారసుతో నాకు సీఎం వనపర్తి మార్కెట్ యార్డ్ చైర్మన్ పదవి ఇచ్చినందుకు ప్రత్యేక ధన్యవాదాలు తెలుపుతున్నా నని చెప్పారు. అంతేగాక గౌడ సంఘానికి ఇంత సహాయం చేస్తున్నందుకు వారి సేవలకు మేమంతా వారికి రుణపడి ఉంటామని ఆయన తెలియజేశారు. సీఎం రేవంత్ రెడ్డి పొన్నం ప్రభా కర్ గౌడు, వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి లకు ఆయన ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

## కామారెడ్డిలో నీటి కటకట



కామారెడ్డి జిల్లా కేంద్రంలోని కొన్ని ప్రాంతాల్లో ఐదు రోజులకోసారి అధికారులు నీటిని విడుదల చేయడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. చేసేదిలేక ట్యాంకర్ల ద్వారా నీటిని తెప్పించుకొని డ్రమ్ముల్లో నింపుకుంటూ కాలం వెళ్లదీస్తున్నారు. మరోవైపు పట్టణంలో ప్రజలకు సరిపడా నీటి సరఫరా లేకపోవడంతోనే ఇబ్బందులు తలెత్తుతున్నాయని అధికారులు పేర్కొంటున్నారు. ఏదేమైనా నీటి కోసం అరిగోస పడుతున్నామని, అధికారులు స్పందించి నీటి సమస్యకు శాశ్వత పరిష్కారం చూపాలని ప్రజలు కోరుతున్నారు.

- కామారెడ్డి, ప్రజానావ





### త్వరితగతిన చందుర్తి - మోత్కురావుపేట

# రోడ్డు నిర్మాణం పూర్తిచేయాలి

- అటవీ శాఖ నుంచి సాధ్యమైనంత త్వరగా అనుమతులు వచ్చేలా చూడాలి
- ప్రభుత్వ విప్, వేములవాడ శాసనసభ్యులు ఆది శ్రీనివాస్



**చందుర్తి, ప్రజానావ:** రాజన్న సిరిసిల్ల జిల్లా చందుర్తి మండల కేంద్రం నుంచి మోత్కురావుపేట వరకు ప్రగతిలో ఉన్న రోడ్డు నిర్మాణం పనులను త్వరితగతిన పూర్తి చేసేందుకు తగిన చర్యలు చేపట్టాలని ప్రభుత్వ విప్, వేములవాడ శాసనసభ్యులు ఆది శ్రీనివాస్ అధికారులను ఆదేశించారు. సోమవారం చందుర్తి - మోత్కురావుపేట వరకు నిర్మిస్తున్న రోడ్డును జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా తో కలిసి విప్ క్షేత్ర స్థాయిలో పరిశీలించి, రోడ్ నిర్మాణాన్ని పూర్తి చేయడానికి చేపట్టాల్సిన చర్యలపై ఆరా తీశారు. అటవీ శాఖ, ఆర్అండ్‌బీ శాఖ అధికారులు పనుల పురోగతిని ప్రభుత్వ విప్, కలెక్టర్‌కు వివరించారు. 6.5 కిలోమీటర్ల రోడ్డు నిర్మాణం ఇప్పటికే పూర్తయిందని, ఆర్అండ్‌బీ ఏఈ వివరించారు. 3.4 కిలోమీటర్ల రోడ్డు నిర్మాణం కోసం అటవీ శాఖ నుంచి అనుమతి రావాలని పేర్కొన్నారు. నిర్మాణానికి సంబంధించి అటవీ శాఖ నుంచి అనుమతి వచ్చేలా చర్యలు తీసుకోవాలని అటవీ శాఖ అధికారిని ప్రభుత్వ విప్ ఆదేశించారు. క్షేత్ర స్థాయిలో రాకపోకలకు ప్రజలకు ఇబ్బందులు తలెత్తకుండా చూడాలని సూచించారు. వీరి వెంట అటవీ శాఖ అధికారి బాలామణి, ఆర్డీఓ రాజేశ్వర్, ఆర్అండ్‌బీ ఏఈ సతీష్, స్థానిక ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# రైతన్నకు రంది లేకుండా చూస్తాం

- తక్కువ ఖర్చుతో ఎక్కువ ఆయకట్టు సాగులోకి
- ఉమ్మడిగా పనులు చేపట్టి త్వరగా పూర్తి చేయాలి
- కలికోట సూరమ్మ చెరువు సందర్శనలో ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్



**వేములవాడ రూరల్, రుద్రంగి, చందుర్తి,ప్రజానావ:** రైతన్నకు రంది లేకుండా చూస్తామని, సాగుకు సరిపడా నీటిని అందించి రైతన్నలకు ఇబ్బందులు లేకుండా చర్యలు చేపడుతామని ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ పేర్కొన్నారు. రుద్రంగి మండల పరిధిలో శ్రీపాద ఎల్లంపల్లి ప్రాజెక్టులో భాగంగా నిర్మిస్తున్న కలికోట సూరమ్మ చెరువును రాజన్న సిరిసిల్ల జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా, జగిత్యాల జిల్లా కలెక్టర్ సత్య ప్రసాద్ తో కలిసి ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ క్షేత్ర స్థాయిలో సందర్శించారు. అతి తక్కువ ఖర్చుతో ఎక్కువ ఆయకట్టుకు నీరు అందించే ప్రాజెక్టుల నిర్మాణం త్వరగా చేపట్టాలని నిర్ణయించడం జరిగిందని చెప్పారు. కలికోట సూరమ్మ చెరువు నుండి కుడి, ఎడమ కాలువల ద్వారా సుమారు 43వేల ఎకరాలకు సాగునీరు అందనుందని పేర్కొన్నారు. రైత న్నలకు సాగునీటిని సమృద్ధిగా అందించడమే ప్రభుత్వ లక్ష్యమని స్పష్టం చేశారు. కలికోట సూరమ్మ చెరువు లో నష్టపోతున్న పైపు లైన్ చెరువులకు, బావులకు నష్టపరిహారం చెల్లించి.. పనులు సాధ్యమైనంత త్వరగా పూర్తి చేసేలా ప్రణాళిక రూపొందించి, ఈ ప్రాంత ప్రజల చిరకాల ఆకాంక్ష నెరవేర్చనున్నామని ప్రభుత్వ విప్ పేర్కొన్నారు. రేపు ముఖ్యమంత్రితో జరిగే సమావేశంలో శ్రీపాద ఎల్లంపల్లి ప్రాజెక్టుపై రాజన్న సిరిసిల్ల, జగిత్యాల జిల్లా కలెక్టర్లు నివేదిక అందజేయాలని కోరారు. రైతన్నకు రంది లేకుండా ప్రభుత్వం రైతుల సంక్షేమం కోసం, అభివృద్ధి కోసం చిత్తశుద్ధితో పని చేస్తుందని తెలిపారు. కలికోట సూరమ్మ చెరువును పూర్తిస్థాయిలో నిర్మించేందుకు రెండు జిల్లాల కలెక్టర్లు, ఇంజనీరింగ్ విభాగాల అధికారులు సహకరించి, రైతులకు సాగునీటిని అందించేందుకు చేపడుతున్న ఘట్టంలో భాగస్వామ్యులు కావాలని కోరారు.

### చెరువు పనులు, పంప్ హౌస్ పరిశీలన

వేములవాడ రూరల్ మండలం ఫాజుల్ నగర్, మర్రిపల్లి గ్రామాల్లోని చెరువు పనులను, చందుర్తి మండలం జోగాపూర్ లోని పంప్ హౌస్ ను జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా తో కలిసి ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ క్షేత్ర స్థాయిలో సందర్శించారు. మర్రిపల్లి లోని చెరువు బండ్ పనులు పూర్తిస్థాయిలో చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. జోగాపూర్ పంప్ హౌస్‌ను పరిశీలించి, ఏ విధంగా పంప్ హౌస్‌ను నిర్వహిస్తున్నారనే వివరాలను అడిగి తెలుసుకున్నారు. వీరి వెంట వేములవాడ ఆర్డీఓ రాజేశ్వర్, శ్రీపాద ఎల్లంపల్లి ఈఈ సంతు ప్రకాశ్ రావు, సంబంధిత అధికారులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

# ఇలా చేయడం సరికాదు

- అభివృద్ధి పనుల్లో ప్రొటోకాల్ పాటించరా?
- అధికారుల తీరుపై మెట్టుగూడ కార్పొరేటర్ ఆగ్రహం




**సికింద్రాబాద్, ప్రజానావ:** మెట్టుగూడ డివిజన్ పరిధిలో జరుగుతున్న పలు అభివృద్ధి పనుల్లో జీహెచ్ఎంసీ అధికారులు ప్రొటోకాల్ పాటించకపోవడంపై మెట్టుగూడ కార్పొరేటర్ రసూరి సునీత అధికారుల తీరుపై ఆగ్రహం వ్యక్తం చేశారు. బోనాల ఉత్సావాల్లో భాగంగా సోమవారం మెట్టుగూడ ఆలుగడ్డ బావి సమీపంలోని ముత్యాలమ్మ - ఎల్లమ్మ ఆలయ అభివృద్ధి పనులకు రూ.3 లక్షల నిధులు మంజూరయ్యాయి. అయితే స్థానిక ప్రజాప్రతినిధికి ఎలాంటి సమాచారం ఇవ్వకుండా కాంగ్రెస్ నాయకులు అత్యుత్సాహంతో ఆలయ మరమ్మతు పనులకు కొబ్బరికాయలు కొట్టి ప్రారంభించారు. విషయం తెలిసిన కార్పొరేటర్ రసూరి సునీత వెంటనే ముత్యాలమ్మ ఆలయం వద్దకు చేరుకొని స్థానిక కార్పొరేటర్‌కు సమాచారం ఇవ్వకుండా ఎలా పనులను ప్రారంభిస్తారని అధికారులను నిలదీశారు. ఈ పద్ధతి సరికాదన్నారు. వెంటనే దీనిపై జీహెచ్ఎంసీ సికింద్రాబాద్ జోనల్ కమిషనర్ రవికిరణ్‌ను కలిసి ఫిర్యాదు చేశారు. బీఆర్ఎస్ పార్టీ అధికారం ఉన్న సమయంలో ఇలాంటి చర్యలకు పాల్పడలేదని, కాంగ్రెస్ నేతలు మాత్రం ప్రజల ద్వారా ఎన్నుకున్న ఎమ్మెల్యేలు, కార్పొరేటర్లకు గౌరవం ఇవ్వడం లేదని వ్యాఖ్యానించారు.



# శ్రావణంలో బ్రేక్ దర్శనం

- భక్తుల కోసం అత్యాధునిక 96 వసతి గదులు
- ఆగస్టులో అందుబాటులోకి గుడి చెరువు బండ్ పార్క్
- వీటీడీఏ, వేములవాడ ఆలయ అభివృద్ధిపై సమీక్షలో ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్

**వేములవాడ, ప్రజానావ:** ఈ శ్రావణ మాసంలో వేములవాడ రాజన్న ఆలయంలో బ్రేక్ దర్శనానికి ఏర్పాట్లు చేయిస్తున్నామని ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ తెలిపారు. వీటీడీఏ, వేములవాడ ఆలయ అభివృద్ధిపై వేములవాడ రాజన్న ఆలయ ఈఓ గెస్ట్ హౌస్ లో కలెక్టర్ సందీప్ కుమార్ ఝా, ఈఓ వినోద్ రెడ్డి తో కలిసి ప్రభుత్వ విప్ సోమవారం సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా రాజన్న ఆలయంలో ఈ శ్రావణ మాసంలో బ్రేక్ దర్శనం చేసుకునేందుకు అన్ని ఏర్పాట్లు చేస్తున్నామని ఈఓ వెల్లడించారు. రాజన్న గుడి చెరువులో భక్తుల కోసం అత్యాధునిక వసతులతో రూ. 32 కోట్ల అంచనాలతో 96 గదులు నిర్మించనున్నామని, ఈ మేరకు ప్రణాళిక సిద్ధం చేస్తున్నామని తెలిపారు. బద్ది పోచమ్మ ఆలయ నిర్మాణ పనుల పురోగతి పై అడిగి తెలుసుకున్నారు. గుడి చెరువులో బండ్ అండ్ పార్క్ నిర్మాణంలో భాగంగా ఆగస్టు నెలాఖరులోగా పూర్తి చేస్తామని చెప్పారు. నటరాజ, సూర్య నమస్కారం విగ్రహాలు, అంఫీథియేటర్, ఇంటర్నల్ పాత్ వే, జోన్ వన్ ప్లాంటేషన్ పూర్తి కాగా, లాండ్ స్కేప్, గ్రానైట్ ఫ్లోరింగ్ తదితర పనులు 80 శాతం పూర్తి అయ్యాయని తెలిపారు. వీటీడీఏ పనుల్లో భాగంగా ఎంపీడీఓ కార్యాలయం ఆవరణలో రూ. 2 కోట్లతో మున్సిపల్ పార్క్ నిర్మాణ పనులు తుది దశలో ఉన్నాయని తెలిపారు. రూ.30లక్షలతో రాజన్న ఆలయం సమీపంలో అంబేద్కర్ విగ్రహం వద్ద తీర్చిదిద్దనునామని మున్సిపల్ కమిషనర్ అన్వేష్ తెలిపారు. ఇక్కడ ఆర్డీవో రాజేశ్వర్, టూరిజం శాఖ డీఈ విద్యాసాగర్, జేఈ జీవన్, ఆలయ ఈఈ రాజేష్, డీఈ రఘునందన్, రామేశ్వర్ రావు, మున్సిపల్ కమిషనర్ అన్వేష్, ఆర్ అండ్ బీ ఏఈ సతీష్, డీటీసీపీఓ అన్సారీ తదితరులు పాల్గొన్నారు.



### ఎడతెరిపిలేని వర్షాల పట్ల

# అధికారులు అప్రమత్తంగా ఉండాలి


### వనపర్తి ఎమ్మెల్యే మేఘారెడ్డి

**వనపర్తి, ప్రజానావ:** ఆస్తి నష్టం ప్రాణ నష్టం జరగ కుండా ముందస్తు చర్యలు చేపట్టాలి. శిథిలావస్థ ఇండ్లల్లో నివాసం ఉంటున్న కుటుం బాలను ఖాళీ చేయించాలి. సీజనల్ వ్యాధులు వ్యాప్తి చెందకుండా మురుగు కాలువలను శుభ్రం చేసి దోమలు వ్యాప్తి చెంద కుండా పారిశుద్ధ్య చర్యలు చేపట్టాలి. అధికారులకు ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి ఆదేశాలు. ఎడతెరిపి లేకుండా వర్షాలు కురుస్తున్నాయని అధికారులు అప్రమ త్తంగా ఉండి తగు ముందస్తు చర్యలు తీసుకోవా లని వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి అధికారులను ఆదేశించారు. వనపర్తి నియోజకవర్గం పరిధి లోని అన్ని మండలాల తహసీల్దార్‌లు ఎంపీడీవోలు , మున్సిపల్ కమిషనర్లతో ఆయన ఫోన్లో మాట్లాడుతూ. వర్షాలపై తగు సూచనలు, చేశారు.మరో మూడు ,నాలుగు రోజులు వర్షాలు పడే అవకాశం ఉందని ఎక్కడ కూడా ఆస్తి నష్టం, ప్రాణనష్టం జరగకుండా అధికారు లు ముందస్తు చర్యలు తీసుకోవాలన్నారు. ఎక్కడ కూడా విద్యుత్ సమస్య తలెత్తకుండా చూసుకోవాలని , ఎక్కడైనా ఎలాంటి సమస్యలు తలెత్తిన తనతో పాటు జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకురావాలని సూచించారు.



# నాలుగేళ్ల నాటి డ్యాన్స్ కట్‌పై ట్రోల్సా?

హైదరాబాద్: తన డ్యాన్స్‌ను ట్రోల్ చేస్తూ సోషల్‌మీడియా వేదికగా ఓ నెటిజన్ పెట్టిన పోస్ట్‌పై నటి అనసూయ స్పందించారు. పారదర్శక, గౌరవప్రదమైన విమర్శలను తాను ఆహ్వానిస్తానని చెప్పారు. 'నా మానసిక ప్రశాంతతను దృష్టిలో ఉంచుకొని కొన్ని విషయాలపై స్పందించకూడదని నిర్ణయించుకున్నా. మహానటి సావిత్రమ్మకు నివాళిగా దాదాపు నాలుగేళ్లక్రితం ఓ ఈవెంట్‌లో నేనిచ్చిన ప్రదర్శనలోని కొన్ని డ్యాన్స్ మూమెంట్స్‌ను ట్రోల్ చేయడం.. వాటికి ఇలా అవమానకర రీతిలో విమర్శలు చేయడం బాధాకరం. ఇక్కడ నా గురించి చెప్పట్లేదు.. నివాళులకు సంబంధించిన విషయాల్లో ఇలా చేయడం ఆ గొప్ప వ్యక్తులను అవమానపర్చినట్లే..! మర్యాదపూర్వకమైన విమర్శలను నేను ఎప్పుడూ స్వాగతిస్తా. ఆ కార్యక్రమంలో నా మొత్తం ప్రదర్శన చూసిన తర్వాత మీరు ఒక నిర్ణయానికి రండి' అని ఎక్స్ (ట్విటర్)లో పోస్ట్ చేశారు. అనసూయ ప్రస్తుతం వరుస సినిమాల్లో యాక్ట్ చేస్తున్నారు. 'పుష్ప 2'తోపాటు 'ఫ్లాష్‌బ్యాక్', 'వోల్ఫ్' వంటి తమిళ చిత్రాల్లో కీలక పాత్రలు పోషిస్తున్నారు.



# భారతీయుడు-2 నెగెటివ్ టాక్

## ప్రారంభ వసూళ్లు వీక్

దాదాపు 28 సంవత్సరాల క్రితం శంకర్ దర్శకత్వంలో రూపొందిన భారతీ-యుడు సినిమా ఎంతటి ఘన విజయం సాధించందో తెలిసిన విషయమే. దానికి సీక్వెల్ భారతీయుడు 2. ఈ నెల 12న ప్రేక్షకుల ముందుకు తీసుకొచ్చారు. అయితే ఫస్ట్ షో నుంచే ఈ సినిమాకు నెగెటివ్ టాక్ రావడం మొదటి భాగమైన భారతీయుడికి ధీటుగా లేకపోవడం వలన మూవీపై చాలా దెబ్బ పడింది. ఇక ఎన్నో అంచనాలతో చిత్రాన్ని వీక్షించడానికి వచ్చిన ప్రేక్షకులకు అడుగడుగునా అసంతృప్తికి గురిచేసిందని సినిమా రివ్యూలు చెబుతున్నాయి. దీనికి తోడు టిక్కెట్ల రేట్లు పెంచడం ఈ చిత్రానికి మైనస్ అనే చెప్పుకోవాలి. తెలంగాణలో టిక్కెట్ల రేట్లు పెంచుకోవడానికి తెలంగాణ ప్రభుత్వంను అనుమతి కోరగా గ్రీన్ సిగ్నల్ ఇచ్చిన విషయం తెలిసిందే. అయితే మల్టిప్లె క్స్‌లలో 75 నుంచి 150 వరకు టిక్కెట్ల రేటు పెంచడానికి ప్రభుత్వం అనుమతిచ్చింది. ఈ చిత్రానికి ఉన్న వీక్ టాక్ తో ప్రారంభ వసూళ్లు కూడా లేకపోవడం గమనార్హం . ఇటీవల విడుదలై బ్లాక్ బస్టర్ గా నిలిచిన కల్కి 2898 ఏడీ సినిమాకు కూడా టిక్కెట్ల రేట్ల పెంపుదల కాస్త మైనస్ గానే మారిందని అందరి అభిప్రాయం. భారతీయుడు-2 కూడా టిక్కెట్ల రేట్లు పెంచడం, సినిమా ప్రేక్షకులను నిరాశపరిచిన విధానం వీటి ప్రభావం కలెక్షన్స్ పై పడే అవకాశం ఉందని విశ్లేషకులు చెబుతున్నారు. ఈ పరిస్థితిలో భారతీయుడు -2 కలెక్షన్స్ కష్టమే అంటున్నారు.



# వచ్చే నెలలోనే కిరణ్ అబ్బవరం, నటి రహస్య గోరక్ వివాహం

నటుడు కిరణ్ అబ్బవరం, నటి రహస్య గోరక్ వివాహానికి ముహూర్తం ఖరారైంది. వచ్చే నెలలో వీరి పెళ్లి జరగనుంది. తనకు కాబోయే భర్త కిరణ్ అబ్బవరం పుట్టినరోజును పురస్కరించుకుని రహస్య ఈ విషయాన్ని బయటపెట్టారు. ఆయనకు బర్త్‌డే విషెస్ చెబుతూ ఇన్‌స్టాలో ఆసక్తికర పోస్ట్ పెట్టారు. 'రాజావారు రాణిగారు' సమయం నుంచి నిశ్చితార్థమైన నాటివరకూ వీరిద్దరూ కలిసి దిగిన పలు ఫొటోలు, వీడియోలతో స్పెషల్ వీడియో క్రియేట్ చేసి దాన్ని అభిమానులతో పంచుకున్నారు. 'హ్యాపీ బర్త్‌డే కిరణ్ అబ్బవరం. మరో 38 రోజుల్లో నిన్ను.. మై హస్బెండ్ అనేందుకు ఆశగా ఎదురుచూస్తున్నా' అని ఆమె క్యాప్షన్ జత చేశారు. 2019లో విడుదలైన 'రాజావారు రాణిగారు'తోనే కిరణ్ తెరంగేట్రం చేశారు. ఇందులో రహస్య కథానాయికగా నటించారు. రొమాంటిక్ డ్రామాగా రూపొందిన ఈ సినిమా ప్రేక్షకులను అలరించింది. ఆ మూవీ షూటింగ్‌లోనే ఇద్దరి మధ్య ఏర్పడిన స్నేహం.. ప్రేమగా మారినట్లు తెలుస్తోంది. మార్చిలో వీరి నిశ్చితార్థం జరిగింది. కిరణ్ ప్రస్తుతం 'క' కోసం వర్క్ చేస్తున్నారు. పాన్ ఇండియా ఫిల్మ్‌గా ఇది విడుదల కానుంది. సుజీత్, సందీప్ దీనికి దర్శకత్వం వహిస్తున్నారు. సోమవారం ఆయన పుట్టినరోజును పురస్కరించుకుని 'క' టీజర్ విడుదల చేశారు.



# వైవిధ్యంగా తంగలాన్ మూవీ చిత్రీకరణ

కథానాయకుడు చియాన్ విక్రమ్ ఎంపిక చేసుకునే పాత్రలు చాలా వైవిధ్యంగా ఉంటాయి. ప్రస్తుతం తంగలాన్ చిత్రంతో ప్రేక్షకుల ముందుకు వస్తున్నారు. కాలా, కబాలి వంటి సినిమాలు రూపొందించిన దర్శకుడు పా.రంజిత్ దర్శకత్వంలో విక్రమ్ కథానాయకుడిగా నటిస్తున్న చిత్రం తంగలాన్. ఈ చిత్రాన్ని పా.రంజిత్ తనదైన శైలిలో అందరూ అబ్బుర పడేలా చిత్రీకరించారని యూనిట్ వర్గాలు చెప్పారు. ఇక విడుదలైన ఈ థియేట్రికల్ ట్రైలర్ చూస్తుంటే తప్పకుండా ఈ చిత్రాన్ని థియేటర్‌లో ఎక్స్‌పీరియన్స్ చేయాల్సిన సినిమాలా అనిపిస్తుందని అంటున్నారు విక్రమ్ అభిమానులు. తంగలాన్ బంగారు నిధుల నేపథ్యంలో యథార్థ సంఘటనలతో తీసిన చిత్రంలా కనిసిస్తుంది. విజువల్స్ ఆకట్టుకునే విధంగా వున్నాయి. మేకింగ్‌లో రిచ్‌నెస్, ప్రొడక్షన్ క్వాలిటీస్ కనిపిస్తున్నాయి. విక్రమ్ ఈ చిత్రంలో అటవి జాతికి చెందిన వీరుడిలాగా? ఇప్పటి వరకు కెరీర్‌లో పోషించనటువంటి వైవిధ్యమైన పాత్రలో కనిపిస్తున్నారు. ఈ పాత్ర కోసం ప్రత్యేక శ్రద్ధ తీసుకుని, కొన్నివారాల పాటు విక్రమ్ ఉపవాసాలు వున్నాడని తెలిసింది. ఈ పాత్ర కోసం విక్రమ్ చాలా హార్డ్ వర్క్ చేశారని తెలుస్తుంది. ఆయన చాలా బరువు తగ్గారు. ఇక ఈ ట్రైలర్ లో ఆ అటవీ ప్రాంతంలో బంగారు నిధులు ఉన్నాయని బ్రిటీషర్లు గుర్తించి అక్కడి గిరిజన తెగ ప్రజలను సహాయం కోరుతారు. ఈ క్రమంలో నిధుల తవ్వకం మొదలు పెడుతారు. అప్పుడు అక్కడి ప్రజలు ఎదురుకునే ప్రమాదాల నుండి ప్రాణాలకు తెగించి కాపాడే పాత్రలో విక్రమ్ కనిపించనున్నాడు. తమ జాతి ప్రజలను కాపాడుకునే వీరుడిగా విక్రమ్ నటన మరో లెవల్‌లో వుంటుందని అంటున్నాయి చిత్ర వర్గాలు.. మాళవిక మోహనన్,పార్వతీలు డీ గ్లామర్ రోల్ లో నటిస్తున్నారు. తంగలాన్ ఆగష్టు 15 న విడుదల కానున్నట్లు సమాచారం.

# పీవీఆర్ థియేటర్‌లో వర్షపు జల్లు

## భార వర్షంతో కల్కి మూవీ రద్దు

ప్రభాస్ హీరోగా నటించిన 'కల్కి 2898 ఏడీ' వసూళ్లు వర్షం కురిపించడమే కాదు థియేటర్‌లోను వర్షం కురిపించింది. పంజాగుట్టలోని పీవీఆర్ థియేటర్‌లో సినిమా చూద్దామని వెళ్లిన ఫ్యాన్స్, ప్రేక్షకులకు చుక్కలు కనిపించాయి. బాక్సాఫీస్ బరిలో ఈ సినిమాకు వసూళ్ల వర్షం కురవడం కాదు... థియేటర్ లోపల నిజంగా వర్షం కురిసింది. దాంతో సినిమా చూస్తున్న ప్రేక్షకులు షాకయ్యారు. ఏం జరుగుతుందో తెలియక ఆందోళనకు గురి అయ్యారు. ఆ తర్వాత షో క్యాన్సిల్ కావడంతో తీరిగ్గా బయట పడ్డారు. ఆదివారం రాత్రి హైదరాబాద్‌లో కుండపోత వర్షం కురిసింది. ఆ వర్షం ప్రభావం 'కల్కి 2898 ఏడీ' సినిమాపై పడింది. నగరం నడిబొడ్డున ఉన్న పీవీఆర్ పంజాగుట్టకు వెళ్లిన ఆడియన్స్ ప్రభాస్ సినిమా పూర్తిగా చూడకుండానే వెనుదిరిగారు. నగరంలో కురిసిన భారీ వర్షాలకు పీవీఆర్ పంజాగుట్ట థియేటర్ పైకప్పు డ్యామేజ్ అయ్యింది. దాంతో థియేటర్ లోపలకు వర్షపు నీరు కురిసింది. తమ మీద నీరు పడటంతో సినిమా చూస్తున్న ప్రేక్షకులకు ఏమీ అర్థం కాలేదు. చివరకు, ఆ షో క్యాన్సిల్ చేసి మధ్యలోనే ప్రేక్షకుల్ని బయటకు పంపించారు. ఇదంతా వీడియో తీసి ఓ ప్రేక్షకుడు సోషల్ మీడియాలో షేర్ చేయగా వైరల్ అయింది. దీనిపై నెటిజన్లు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. వర్షం నీటికి షార్ట్ సర్క్యూట్ అయితే పరిస్థితి ఏంటి ఏంటి? అని పీవీఆర్ సిబ్బందిని నిలదీస్తున్నారు. పూర్ మెయింటెనెన్స్ అని మరో నెటిజన ట్వీట్ చేశాడు. ఈ వీడియోలు చూసిన జనాలు షాక్‌కి గురయ్యారు.

# స్త్రీజనోద్ధరణ పాటుపడిన యోధురాలు

## దుర్గాబాయి దేశ్‌ముఖ్ జయంతి సందర్భంగా..



**విజయవాడ, ప్రజానావ:** తన జీవితమంతా సమాజ సేవకు ముఖ్యంగా స్త్రీజనోద్ధరణకు అంకితం చేసిన స్ఫూర్తిప్రదాత శ్రీమతి దుర్గాబాయి దేశ్‌ముఖ్. ఈమె దేశభక్తురాలిగా, స్వాతంత్ర్య సమరయోధు రాలిగా, సంఘ సంస్కర్తగా, కార్య కర్తగా, రచయిత్రిగా... తన కాలంలో మరెవరూ చూపని ధైర్యసాహసాలను, ప్రజ్ఞను చూపి చరిత్రలో నిలిచిపోయారు. మన ఆంధ్రరాష్ట్రం గర్వించదగ్గ మహిళామూర్తుల్లో దుర్గాబాయిని అగ్రగణ్యులుగా చెప్పుకోవచ్చు. 1909 వ సంవత్సరం జూలై 15వ తేదీన కాకినాడలో కృష్ణవేణమ్మ, రామారావు దంపతులకు దుర్గాబాయి జన్మించారు. ఈమె బాల్యంనుండీ ప్రతిభా పాటవాలను కనబరుస్తూ పది సంవత్సరాల వయస్సులోనే హిందీలో పాండిత్యాన్ని సంపాదించి, హిందీ పాఠశాలను నెలకొల్పి అన్ని వయసులవారికీ విద్యాబోధన కావించేవారు. అందరూ మనిషులుగానే పుడతారు.. కానీ కొందరు మాత్రమే మహామనుషులుగా నిలుస్తారు. నేటి సమాజంలో వేనూళ్లుకున్న స్వార్థం.. నేను, నావాళ్లు.. అనే పదాలకు పూర్తి భిన్నంగా మేము మావాళ్లు అనే భావనతో సమాజంలో మార్పుకు.. సంఘహితం కోసం చేసిన కార్యక్రమాలకు తమ సొంత డబ్బులు, అస్తులు కూడా అమ్మి నేటికి ఆ కార్యక్రమాలతో మానవ జాతిలో చిరస్థాయిగా తరతరాలుగా నిలిచిపోయిన వారే మహనీయులు. అలాంటి వారిలో దుర్గాబాయ్ దేశ్ ముఖ్ ఒకరు. ఆమె వ్యక్తి మాత్రమే కాదు, ఒక వ్యవస్థ, ఓ గొప్ప మహోన్నత శక్తి. మేధావిగా, న్యాయకోవిదు రాలుగా, మానవతావాదిగా, ఆంధ్రమహిళాసభ వ్యవస్థాపకురాలిగా.. బహుముఖ ప్రజ్ఞను కనబరిచి చరిత్ర పుటల్లో మహామనిషిగా కీర్తి సాధించారు. దుర్గాబాయి తన 11 సంవత్సరాల ప్రాయంలో ఖాదీ ప్రదర్శన జరుగుతున్న సమయంలో ఆమెను వాలంటీర్‌గా నియమించినపుడు ఆ ప్రదర్శనను తిలకించడానికి వచ్చిన పండిట్ నెహ్రూగారిని టికెట్ లేని కారణంగా అనుమతించలేదు... బ్రిటిషు అధికారులచే 'ఆడసింహం'గా అభివర్ణించబడ్డ ధీరవనితగా, తనను తాను సంఘానికి సమర్పించుకున్న పూజనీయ వ్యక్తిగా, చైతన్య సేవా స్రవంతిగా అందరినోటా కీర్తించబడ్డ దుర్గాబాయి... 1981 మే 9వ తేదీన హైదరాబాదులో పరమపదించారు.

# ప్రజలను తప్పుదోవ పట్టించేలా ప్రకటనలు

## బీఆర్ఎస్ తీరుపై మండిపడ్డ షబ్బీర్ అలీ



**కామారెడ్డి, ప్రజానావ:** ఉచిత విద్యుత్ కాంగ్రెస్ పార్టీ పేటెంట్ అని మాజీమంత్రి, ప్రభుత్వ సలహాదారు మహ్మద్ అలీ షబ్బీర్ అన్నారు. గతంలో ప్రభుత్వ పథకాల పేరుతో 9ఏళ్లల్లో బిఆర్ఎస్ ఎమ్మెల్యేలు భారీగా సంపాదించారని షబ్బీర్ ఆరోపించారు. ఉద్యోగాల భర్తీ, కరెంట్, జీతాలు తదితర విషయాల్లో ప్రజలను తప్పుదోవ పట్టించేలా బిఆర్ఎస్ చేస్తోందని అన్నారు,. ఉచిత విద్యుత్ కాంగ్రెస్ అమలు చేసిందన్నారు. మిషన్ భగీరథ పెద్ద ఫ్రాడ్ అని తేలిందని అన్నారు. ధరణి ఒక దుర్మార్గమైన సాఫ్ట్‌వేర్ అని కూడా తేలిపోయిందని మండిపడ్డారు. ఏ గ్రామంలో మిషన్ భగీరథ నీళ్ళు రావడం లేదన్నారు. పైపులు, ట్యాంకులు ఉన్నాయి గానీ నీళ్ళు రావడం లేదన్నారు. ఉచిత విద్యుత్ కాంగ్రెస్ పార్టీ పేటెంట్ అని స్పష్టం చేశారు. కరెంట్ కోసం బీఆర్ఎస్ చేసింది ఏంటి అని ప్రశ్నించారు. అప్పుడు చేసి మింగారని అన్నారు. భద్రాద్రి, యాదాద్రి ప్లాంట్ల పేరుతో నిధులు దుర్వినియోగం చేశారని అన్నారు. అయినా బీఆర్ఎస్ నేతలకు అవగాహన రావడం లేదని విమర్శించారు. ఉచిత విద్యుత్‌పై బీఆర్ఎస్ చేసింది ఏంటి అని ఆయన ప్రశ్నించారు. 1999 మేనిఫెస్టో లోనే ఉచిత విద్యుత్ ఇస్తామని చెప్పామన్నారు. 'మేము చేసిన పనిని కంటిన్యూ చేస్తూ మేం చేస్తున్నాం అని చెప్తే ఎలా?' అంటూ నిలదీశారు. బీఆర్ఎస్, కేసీఆర్, కేటీఆర్, హరీష్ పని అయిపోయిందన్నారు. ఎత్తిపోయిన బీఆర్ఎస్ గురించి ఏం మాట్లాడుతాం అంటూ వ్యాఖ్యలు చేశారు. లక్షల కోట్ల రూపాయలు దండుకోవడం తప్పా కేసీఆర్ ఏం చేయలేదన్నారు. రాష్ట్రంలో ఇల్లు లేని కుటుంబం ఉండకూడదు అనేది కాంగ్రెస్ పాలసీ అని అన్నారు. అందుకే ఇందిరమ్మ ఇళ్లకు శ్రీకారం చుట్టామని అన్నారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చాక అందరికీ ఇల్లు ఉండేలా చర్యలు తీసుకుంటున్నామని అన్నారు. సింగరేణి సంస్థ రాష్ట్ర అస్థి. గనులన్ని సింగరేణికి ఉండేలా చూస్తామన్నారు. ప్రభుత్వ అండతో ప్రైవేట్ సంస్థలు శ్రమ దోపిడీ చేస్తున్నాయని మండిపడ్డారు. ధరణి వల్ల లక్షల మంది తమ భూములపై హక్కులు కోల్పోయారన్నారు. ధరణి వల్ల ప్రజలకు చాలా నష్టం కలిగిందని వ్యాఖ్యలు చేశారు. తెలంగాణలో ఇందిరమ్మ రాజ్యం ద్వారా ప్రజల సంపద ప్రజలకు పంచడానికి కాంగ్రెస్ ప్రబుత్వం కృషి చేస్తోందని అన్నారు. ప్రజల అవసరాలే తమ అజెండా అన్నారు. గతంలో సంపద, వనరులు, స్వేచ్ఛ పాలకులకే పరిమితమయ్యాయని అన్నారు. తాము ఏం చేశామో ప్రజలకు తెలుసన్నారు. తొమ్మిది ఏండ్లలో ఏదో అద్భుతం జరిగినట్టు కేసీఆర్ భ్రమ కల్పిస్తున్నారని విమర్శించారు. తెలంగాణ వనరులను ప్రభుత్వ పెద్దలు దోచేస్తున్నారని ఆరోపించారు. నిరుద్యోగ యువత కాంగ్రెస్‌కు పట్టం కట్టారని అన్నారు. ధరణితో తమ భూములు తమకు కాకుండా చేసారని రైతులు ఆందోళన చెందుతున్నారని తెలిపారు. కేసీఆర్ పాలనలో ఇరిగేషన్ పూర్తిగా ఫెయిల్ అయిందన్నారు. కేసీఆర్ పాలనలో ఒక్క వర్గం కూడా సంతోషంగా లేరని చెప్పుకొచ్చారు. తెలంగాణలో స్వేచ్ఛనే లేకుండ పోయిందన్నారు. భయం భయంగా బతకాల్సిన పరిస్థితి తెలంగాణలో ఉండేదన్నారు. పోలీస్ వ్యవస్థ అధికార పార్టీ ఎమ్మెల్యేల చేతిలోకి పోయిందన్నారు. ఇవన్నీ పోయి ప్రజలు ఇప్పుడు స్వేచ్ఛగా బతుకుతున్నారని, ఇచ్చిన హామీల అమలుకు సిఎం రేవంత్ రెడ్డి కృషి చేస్తున్నారని అన్నారు.

# మొక్కలను నాటి.. పచ్చదనం పెంచాలి

## ప్రతి ఒక్కరూ బాధ్యత తీసుకోవాలి

## ఎమ్మెల్యే పోచారం శ్రీనివాసరెడ్డి

**కామారెడ్డి, ప్రజానావ:** వాతావరణంలో అసమానతలు తొలగించేందుకు పర్యావరణాన్ని రక్షించడంలో మొక్కలు పెంపకం తప్పనిసరి అని మాజీ స్పీకర్, ఎమ్మెల్యే పోచారం శ్రీనివాసరెడ్డి తెలిపారు. వన సంరక్షణలో ప్రతి ఒక్కరూ మమేకం కావాలని అన్నారు. ప్రతి ఒక్కరూ భాగస్వామ్యం కావాలన్నారు. ఇది లాభాపేక్ష లేని కార్యక్రమంగా చూడాలన్నారు. పోడు పట్టాలు పొందిన రైతులు తప్పకుండా మొక్కలు పెంచాలన్నారు. ఇలా అయినా కొంత పచ్చదనం దోహదపడగలదన్నారు. అధికారులు, ప్రజాప్రతినిధులు ఏదైనా గ్రామాన్ని దత్తతగా భావించి పెద్ద ఎత్తున మొక్కలు నాటాలని అన్నారు. వ్యాపార దృక్పథంతో చూడకుండా సమాజానికి ఏదైనా పది కాలాల పాటు మేలు కలిగేలా ఉండే ఇలాంటి కార్యక్రమంలో భాగస్వాములు కావాలని కోరారు. ప్రభుత్వం నిర్వహిస్తున్న ఇలాంటి కార్యక్రమంలో పాల్గొని భావితరాలకు పచ్చదనం, ఆరోగ్యకర సమాజాన్ని అందించాలని అన్నారు. నేషనల్ హైవే వెంబడి మొక్కలు పెద్ద ఎత్తున నాటడం జరుగుతుందని తెలిపారు. ఇకపోతే ప్రతీ గ్రామంలో ఈజీఎస్ ఆధ్వర్యంలో నర్సరీలను ఏర్పాటు చేసి మొక్కలను పెంచుతున్నామని అధికారులు అన్నారు. ప్రతీ గ్రామంలో ఈజీఎస్ అధికారులతో నర్సరీలను ఏర్పాటు చేసేలా చర్యలు తీసుకుంటున్నట్లు చెప్పారు. ప్రతీ గ్రామంలో స్థలాలను ఎంపిక చేస్తున్నా మన్నారు. ఫీల్డ్ అసిస్టెంట్లు, వన సంరక్షకుల ఆధ్వర్యంలో మొక్కలను పెంచుతామన్నారు. ముందుగానే ప్రణాళికలు తయారు చేసినట్లు చెప్పారు. రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యం ప్రకారం పచ్చదనాన్ని 33 శాతానికి చేరాలంటే జిల్లాలో ప్రతి ఒక్కరూ 20 మొక్కలు నాటాల్సి ఉంటుందని అధికారులు తెలిపారు. అటవీ శాఖ అధికారుల నిర్లక్ష్యం మూలంగా చాలా చోట్ల అడవి తగ్గిపోయింది. పచ్చదనం కాస్తా కనుమరుగై మైదానాలను తలపిస్తోంది. జిల్లా అంటే ఒకప్పుడు సువిశాల అటవీ ప్రాంతం ఇప్పుడు కాస్తా అడవి హరించుకుపోవడంతో వర్షాలు లేక ఏటా అక్కడక్క డ అల్ప వర్షాపాతం సైతం నమోదు అవుతోంది. అటవీ సంపదను పునరుద్ధరించి ఇలాంటి పరిస్థితులను అధిగమించడానికి ప్రభుత్వం పథకాన్ని అమలు చేస్తోంది. పల్లెల్లో పచ్చదనం వెల్లివిరిసేలా చూస్తోంది. గ్రామాలు, పట్టణాల్లో చైతన్యవంతులైన ప్రజలు మొక్కలు నాటే కార్యాక్రమంలో పాల్గొంటే సంకల్పం నెరవేరినట్లేనని అధికారులు భావిస్తున్నారు. టేకు మొక్కలతో పాటు వివిధ రకాల పూలు, పండ్ల మొక్కలు, యూకలిప్టస్, కానుగ, వేప, జామాయిల్ తదితర రకాల మొక్కలు కొద్ది రోజుల్లోనే నాటేందుకు సిద్ధం కానున్నాయి.

# ఎస్‌బిఐ వడ్డీరేట్లు పెంపు

**న్యూఢిల్లీ, జులై15 :** దేశీయ అతిపెద్ద బ్యాంక్ 'స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా' నిధుల వ్యయం ఆధారిత రుణ వడ్డీ రేట్లను పెంచుతున్నట్లు సోమవారం వెల్లడించింది. కొన్ని కాలపరిమితులపై ఎంసీఎల్ఆర్‌ను 10 బేసిస్ పాయింట్ల (0.10 శాతం) వరకు పెంచింది. సవరించిన రేట్లు సోమవారం నుంచే అమలవుతాయని ఎస్‌బీఐ తన అధికారిక వెబ్‌సైట్‌లో పేర్కొంది. ఏడాది కాలవ్యవధి గల ఎంసీఎల్ఆర్‌ను 8.75 శాతం నుంచి 8.85 శాతానికి, ఆరు నెలల కాలవ్యవధికి 8.65 శాతం నుంచి 8.75 శాతానికి, రెండేళ్లకు 8.85 శాతం నుంచి 8.95 శాతానికి, మూడేళ్ల కాలపరిమితి 8.95 శాతం నుంచి 9 శాతానికి ఎస్‌బీఐ పెంచింది. దీంతో ఎంసీఎల్ఆర్ ఆధారిత లోన్ల ఈఎంఐలు మరింత భారం కానున్నాయి. ఎస్‌బీఐ ఆటో రుణాలు ఒక సంవత్సరం, వ్యక్తిగత రుణాలు 2 సంవత్సరాల ఎంసీఎల్ఆర్‌కు అనుసంధా నించి ఉన్నాయి. ఎంసీఎల్ఆర్ అనేది ప్రామాణిక రుణ రేటు. నిధుల సేకరణకు బ్యాంకులకు అయ్యే వ్యయం, నిర్వహణ వ్యయం, క్యాష్ రిజర్వు రేషియో (సీఆర్ఆర్), కాల పరిమితి, ప్రీమియంలను పరిగణలోకి తీసుకుని ఎంసీఎల్ఆర్‌ను లెక్కిస్తారు. బ్యాంకులు ఎంసీఎల్ఆర్ కంటే తక్కువకు రుణం అందించే అవకాశం ఉండదు. వివిధ కాలపరిమితులకుఎంసీఎల్ఆర్ వేర్వేరుగా ఉంటుంది.

# ఏపీలో ఇసుక అక్రమ తవ్వకాల వ్యవహారం

## అక్రమ తవ్వకాలపై రాష్ట్ర ప్రభుత్వం అఫిడవిట్

## ఆగస్ట్ 2 వరకు విచారణ వాయిదా



**న్యూఢిల్లీ, జులై 15 :** ఏపీలో ఇసుక అక్రమ తవ్వకాల వ్యవహారంపై సుప్రీంకోర్టు విచారణ చేపట్టింది. అక్రమ తవ్వకాల వ్యవహారంపై రాష్ట్ర ప్రభుత్వం అఫిడవిట్ దాఖలు చేసింది. మరిన్ని వివరాలు కోర్టు ముందుంచేందుకు కొంత సమయం కోరింది. గతంలో అధికారులు దాఖలు చేసిన నివేదికలపై అనుమానాలున్నాయని పేర్కొంది. వాస్తవాలు దాఖలు చేయలేదంటూ మీడియాలోనూ కథనాలు వచ్చాయని గుర్తుచేసింది. నివేదికలన్నీ పునఃపరిశీలించి ఆధారాలతో వివరాలు సేకరిస్తామని తెలిపింది. పూర్తి వివరాలను కోర్టు ముందుంచుతామని ప్రభుత్వం తరపు న్యాయవాదులు చెప్పారు. మరోవైపు పూర్తిస్థాయి నివేదిక సమర్పణకు తమకూ సమయం కావాలని కేంద్రం కోరింది. 6 వారాల సమయం కావాలని కేంద్ర పర్యావరణ మంత్రిత్వ శాఖ తెలిపింది. ఇప్పటికే తాము 7 జిల్లాల్లో తనిఖీలు జరిపి నివేదికను కోర్టు ముందుంచినట్లు చెప్పింది. మిగిలిన జిల్లాల్లోనూ తనిఖీలు జరిపేందుకు 6 వారాల సమయం కావాలని కోరింది. తమ ఆధారాలు పరిగణనలోకి తీసుకోవాలని పిటిషనర్ దండా నాగేంద్రకుమార్ విజ్ఞప్తి చేశారు. వాదనలు విన్న జస్టిస్ అభయ్ ఎస్ ఓకా ధర్మాసనం విచారణను ఆగస్టు 2కు వాయిదా వేసింది. ఆగస్టు 2 కల్లా ఏపీలో ఇసుక అక్రమ తవ్వకాలపై నివేదిక ఇవ్వాలని ఆదేశించింది. గత ప్రభుత్వ హయాంలో ఇసుక అక్రమాలకు సంబంధించి పిటిషన్‌పై సోమవారం సుప్రీంలో విచారణకు వచ్చింది. జస్టిస్ అభయ్ ఒకా ధర్మాసనం పిటిషన్‌పై విచారణ జరిపింది. తదుపరి విచారణను ఆగస్టు 2కు ఉన్నతన్యాయస్థానం వాయిదా వేసింది. ఏపీలో ప్రభుత్వం మారిందని ఏపీ ప్రభుత్వం తరపు న్యాయవాది హుజెఫా అహ్మదీ... సుప్రీంకోర్టుకు తెలిపారు. గత అధికారులు ఇసుక తవ్వకాల్లో పెద్దగా ఉల్లంఘనలు జరగలేదని నివేదిక ఇచ్చారన్నారు. అదే సమయంలో మీడియాలో అందుకు విరుద్ధంగా ప్రసారాలు వచ్చాయని.. అందువల్ల రెండిటినీ పరిశీలించి సమగ్ర నివేదిక ఇవ్వాలని ఏపీ ప్రభుత్వం సమయం కోరిందని కోర్టుకు తెలిపారు. నివేదికతో పాటు ఉల్లంఘనపై ఎలాంటి చర్యలు తీసుకున్నారో అఫిడవిట్ దాఖలు చేయాలని సుప్రీంకోర్టు ఆదేశాలు జారీ చేసింది. ఏపీలో 7 జిల్లాల్లో అక్రమ ఇసుక తవ్వకాలపై తనిఖీలు పూర్తి చేసామని, మరో ఆరు జిల్లాల్లో తనిఖీలు చేయాల్సి ఉందని సుప్రీంకోర్టుకు కేంద్ర పర్యావరణ శాఖ తరపు న్యాయవాది తెలిపారు. మరో ఆరు జిల్లాల్లో సర్వే పూర్తి చేసేందుకు ఆరు వారాల సమయం ఇవ్వాలని కోరారు. ఏపీలో ఇసుక అక్రమ తవ్వకాలపై కేంద్ర పర్యావరణ శాఖ మధ్యంతర నివేదిక చేసింది. ఏపీలో ఇసుక అక్రమాలపై పూర్తి స్థాయి నివేదిక చేస్తామని సుప్రీంకోర్టుకు పర్యావరణ శాఖ తరపు న్యాయవాది తెలియజేశారు. ఈ క్రమంలో ఏపీలో ఇసుక అక్రమాలపై విచారణను సుప్రీం ధర్మాసనం ఆగస్టు 2కు వాయిదా వేసింది. కాగా... ఏపీలో ఇసుక అక్రమాలపై గతంలో కూడా సుప్రీం సీరియస్ అయిన విషయం తెలిసిందే. ప్రతి ఇసుక రీచ్‌ను సందర్శించి అక్కడ జరిగిన అక్రమాలపై నివేదిక ఇవ్వాలని కేంద్ర కమిటీకి సుప్రీం ఆదేశించింది. ఇసుక అక్రమాలను ఖరారు చేసి గతంలో జేపీ వెంచర్స్‌కు గ్రీన్ ట్రిబ్యునల్ భారీ జరిమానా విధించిన సంగతి విధితమే.



# ఉప్పొంగుతున్న హుస్సేన్‌సాగర్

**• ఒక్కరోజు వర్షానికే నిండుకుండలా సాగరం • మరో ఐదు రోజులపాటు భారీ వర్ష హెచ్చరిక**

**హైదరాబాద్, ప్రజానావ:** ఆదివారం కురిసిన భారీ వర్షానికి హైదరాబాద్‌లోని హుస్సేన్‌సాగర్ నిండుకుండలా మారింది. జలాశయంలోకి ఎగువ నుంచి భారీగా వరద నీరు వచ్చి చేరుతోంది. లోతట్టు ప్రాంతాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని అధికారులు సూచించారు. హుస్సేన్‌సాగర్ జలాశయం పూర్తి స్థాయి నీటిమట్టం 514 అడుగులు. ప్రస్తుతానికి నీటి మట్టం 513 అడుగులు దాటింది. ఎగువన కురుస్తున్న వర్షాలకు వరద నీరు మొత్తం హుస్సేన్‌సాగర్‌లో చేరుతోంది. కూకట్‌పల్లి, బంజార, బుల్కాపూర్ నాలాల నుంచి భారీగా వరద వస్తోంది. హుస్సేన్ సాగర్ 2 గేట్లు ఎత్తి వరదనీటిని దిగువకు విడుదల చేస్తున్నారు. నీటిమట్టం పెరిగితే ఎలాంటి చర్యలు తీసుకోవాలనే అంశంపై జీహెచ్ఎంసీ అధికారులు పరిశీలన చేశారు. మళ్లీ రానున్న 24 గంటల్లో వర్షాలు కురిసే నేపథ్యంలో ముంపునకు గురయ్యే కవాడిగూడ, మిగిలిన ప్రాంతాల ప్రజలనూ జీహెచ్ఎంసీ అధికారులు అప్రమత్తం చేశారు. నైరుతి రుతుపవనాల కారణంగా ఇప్పటికే రెండు తెలుగు రాష్ట్రాల్లో జోరు వానలు కురుస్తున్నాయి. నేటి నుంచి ఐదు రోజుల పాటు తెలుగురాష్ట్రాల్లో విస్తారంగా వర్షాలు కురుస్తాయని వాతావరణ శాఖ అధికారులు వెల్లడించారు. నైరుతి రుతుపవనాలు బలపడటానికి తోడు.. అల్ప పీడన ప్రభావంతో మోస్తరు నుంచి భారీ వర్షాలు కురుస్తాయని చెప్పారు. ఈ వర్షాలు ఈ రోజు నుంచి ఐదు రోజుల పాటు అంటే జులై 18 వరకు ఈ వర్షాలు పలు జిల్లాల్లో వర్షాలు కురుస్తాయని కొన్ని జిల్లాలకు వర్ష సూచన చేసింది. ఆంధ్రప్రదేశ్‌లో నైరుతి రుతుపవనాలకు తోడు ఆవర్తనం ప్రభావంతో వర్షాలు కురుస్తాయని వాతావరణ కేంద్రం చెప్పింది. ఏపీకి భారీ వర్షసూచన చేసింది వాతావరణశాఖ. రాష్ట్రంలో అల్లూరి సీతరామ రాజు, ఎన్టీఆర్, కృష్ణ, ఏలూరు జిల్లాలకు ఆరెంజ్ అలర్ట్‌ను అమరావతి వాతావరణ శాఖ జారీ చేసింది. ఇక ఏపీలో మిగిలిన జిల్లాలకు ఎల్లో అలర్ట్ జారీ చేసింది. నేడు, రేపు కోస్తా జిల్లాల్లో భారీవర్షాలు కురిసే అవకాశం ఉండగా.. అలాగే, రాయలసీమలో తేలికపాటి నుంచి ఓ మోస్తరు వర్షాలు కురుస్తాయని హెచ్చరించింది. పిడుగులతో కూడిన భారీ వర్షాలు పడే అవకాశం ఉన్న నేపథ్యంలో అధికారులు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. గంటకు 30-40 కి.మీ వేగంతో ఈదురు గాలులు వీస్తాయని తెలిపింది. మత్స్యకారులు వేటకు వెళ్లొద్దని హెచ్చరించింది. రైతులు జాగ్రత్తలు తీసుకోవాలని విపత్తుల నిర్వహణ సంస్థ సూచించింది.




# కోపా అమెరికా ఫుట్‌బాల్

# ఛాంపియన్ అర్జెంటీనా

**ఫ్లోరిడా:** కోపా అమెరికా ఫుట్‌బాల్ టోర్నమెంట్‌లో అర్జెంటీనా ట్రోఫీని సొంతం చేసుకుంది. సోమవారం ఉదయం కొలంబియాతో జరిగిన ఉత్కంఠభరిత ఫైనల్లో అర్జెంటీనా 1-0 గోల్ తేడాతో జయకేతనం ఎగుర వేసింది. 23 ఏళ్ల సుదీర్ఘ విరామం తర్వాత కోపా ఫుట్‌బాల్ టోర్నమెంట్‌లో తుది పోరుకు అర్హత సాధించిన కొలంబియాకు నిరాశే మిగిలింది. ఆరంభం నుంచే పోరు ఆసక్తికరంగా సాగింది. ఇటు అర్జెంటీనా అటు కొలంబియా ఆటగాళ్లు అసాధారణ ఆటతో అలరించారు. ఒకరి గోల్ పోస్ట్‌పై మరోకరూ వరుస దాడులు చేస్తూ ముందుకు సాగారు. అయితే ఇరు జట్ల పటిష్టమైన డిఫెన్స్ వల్ల గోల్స్ మాత్రం లభించలేదు. అర్జెంటీనా కాస్త దూకుడుగా ఆడినా ఫలితం లేకుండా పోయింది. కొలంబియా ఆటగాళ్లు అద్భుత పోరాట పటిమతో అర్జెంటీనా దాడులను సమర్థంగా తిప్పికొట్టారు. మరోవైపు అర్జెంటీనాకు పలు సార్లు గోల్స్ చేసే అవకాశం లభించినా సద్వినియోగం చేసుకోలేక పోయింది. కొలంబియా గోల్ కీపర్ అద్భుత ఆటతో అర్జెంటీనా ఆటగాళ్ల దాడులను సమర్థంగా అడ్డుకున్నాడు. ప్రథమార్ధం ముగిసే సమయానికి ఇరు జట్లు గోల్స్ సాధించడంలో విఫలమయ్యాయి. దీంతో తొలి అర్ధ భాగం గోల్ లేకుండానే ముగిసింది. సెకండ్ హాఫ్‌లో కూడా పోరు ఆసక్తికరంగా సాగింది. ఈసారి రెండు జట్లు దూకుడును మరింత పెంచాయి. ఎటాకింగ్ గేమ్‌తో గోల్స్ కోసం సర్వం ఒడ్డాయి. ఇటు కొలంబియా ఆటగాళ్లు అటు అర్జెంటీనా ఆటగాళ్లు గోల్ సాధించేందుకు తీవ్రంగా శ్రమించారు. అయినా ఫలితం లేకుండా పోయింది. రెండో హాఫ్ ముగిసినా ఇరు జట్లకు ఒక్క గోల్ కూడా లభించలేదు. ఇలాంటి స్థితిలో అదనపు సమయం కేటాయించక తప్పలేదు. ఇందులో మాత్రం అర్జెంటీనా పైచేయి సాధించింది. 112వ నిమిషంలో మార్టినెజ్ అర్జెంటీనాకు అద్భుత గోల్‌ను సాధించి పెట్టాడు. ఈ ఆధిక్యాన్ని చివరి వరకు కాపాడుకోవడంలో సఫలమైన అర్జెంటీనా కోపా అమెరికా ఫుట్‌బాల్ ఛాంపియన్‌గా అవతరించింది. అర్జెంటీనాకు ఇది ఓవరాల్‌గా 16వ కోపా అమెరికా టైటిల్ కావడం గమనార్హం. ఈ టోర్నీలో రికార్డు స్థాయిలో 30 సార్లు ఫైనల్‌కు చేరిన అర్జెంటీనా 16 సార్లు ట్రోఫీని దక్కించుకుంది. కాగా, అర్జెంటీనా దిగ్గజ ఆటగాడు లియోనల్ మెస్సికి ఇదే చివరి కోపా అమెరికా మ్యాచ్ కావడం విశేషం. ఫైనల్లో మెస్సి గాయపడ్డాడు. కులికాలి చీలలమండకు గాయం కావడంతో నొప్పితో విలవిల్లాడాడు. గాయం బాధిస్తున్నా మెస్సి మాత్రం ఆటను కొనసాగించాడు. కానీ 64వ నిమిషంలో నొప్పి తీవ్ర రూపం దాల్చడంతో మెస్సి మైదానాన్ని వీడాల్సి వచ్చింది. అర్జెంటీనా విజయం సాధించిన తర్వాత మైదానంలోకి వచ్చిన మెస్సి సహచరులతో కలిసి సంబరాలు చేసుకున్నాడు.

# స్పెయిన్‌దే యూరో కప్

## ఫైనల్లో ఇంగ్లండ్ ఓటమి



**బెర్లిన్ (జర్మనీ):** ప్రతిష్ఠాత్మకమైన యూరో కప్ ఫుట్‌బాల్ (2024) టోర్నమెంట్‌లో స్పెయిన్ విజేతగా నిలిచింది. సోమవారం తెల్లవారు ఝాము ఆసక్తికరంగా సాగిన ఫైనల్లో స్పెయిన్ 2-1 గోల్స్ తేడాతో బలమైన ఇంగ్లండ్‌ను ఓడించి ట్రోఫీని సొంతం చేసుకుంది. ఊహించినట్టే ఫైనల్ సమరం ఆరంభం నుంచే నువ్వానేనా అన్నట్టు సాగింది. ఇటు ఇంగ్లండ్ అటు స్పెయిన్ ఆటగాళ్లు సర్వం ఒడ్డి పోరాడారు. దీంతో మ్యాచ్‌లో చివరి నిమిషం వరకు హెూరాహెూరీ తప్పలేదు. ఇంగ్లండ్, స్పెయిన్ ఆటగాళ్లు మైదానంలో పాదరసంలా కదులుతూ గోల్స్ కోసం తీవ్రంగా శ్రమించారు. ఇరు జట్లు ఆటగాళ్లు దూకుడును ప్రదర్శించడంతో మ్యాచ్ ఆసక్తికరంగా సాగింది. ప్రారంభంలో రెండు జట్లకు గోల్స్ దక్కలేదు. ఇంగ్లండ్‌తో పోల్చితే స్పెయిన్ ప్రథమార్ధంలో కాస్త పైచేయిని కనబరిచింది. కానీ ఇంగ్లండ్ పటిష్టమైన డిఫెన్స్‌ను దాటుకుని గోల్స్ మాత్రం సాధించలేక పోయింది. ఎట్టకేలకు 47వ నిమిషంలో స్పెయిన్ శ్రమ ఫలించింది. నికో విలియమ్స్ అద్భుత గోల్‌తో స్పెయిన్‌కు ఆధిక్యం సాధించి పెట్టాడు. విలియమ్స్ చేసిన చిరస్మరణీయ గోల్‌తో స్పెయిన్ 1-0 ఆధిక్యంలోకి దూసుకెళ్లింది. తర్వాత ఇంగ్లండ్ దూకుడును పెంచింది. వరుస దాడులతో స్పెయిన్‌ను ఉక్కిరిబిక్కిరి చేసింది. స్కోరును సమం చేసేందుకు ఇంగ్లండ్ ఆటగాళ్లు సర్వం ఒడ్డారు. 73వ నిమిషంలో ఇంగ్లండ్ శ్రమ ఫలించింది. కొలె పల్మర్ అద్భుత గోల్ సాధించి స్కోరును 1-1తో సమం చేశాడు. అయితే ఈ ఆనందం ఇంగ్లండ్‌కు ఎక్కువ సేపు నిలువలేదు. 86వ నిమిషంలో మైఖేల్ ఒయర్‌జబాల్ స్పెయిన్‌కు రెండో గోల్ సాధించి పెట్టాడు. దీంతో ఇంగ్లండ్ ఒక్కసారి షాక్‌కు గురైంది. దీన్ని నుంచి తేరుకొనే లోపే స్పెయిన్ 2-1 తేడాతో మ్యాచ్‌ను గెలిచి యూరో కప్‌ను సొంతం చేసుకుంది. ఇక ఈసారి ఎలాగైనా ట్రోఫీని సాధించాలని భావించిన ఇంగ్లండ్‌కు నిరాశ తప్పలేదు. ఈ టోర్నమెంట్‌లో ఇరు జట్లు అసాధారణ ఆటను కనబరిచాయి. ఒక్కో మెట్టును దాటుకుంటూ ఫైనల్ వరకు దూసుకొచ్చాయి. తుది పోరులో కూడా ఇటు ఇంగ్లండ్ అటు స్పెయిన్ అసాధారణ ఆటతో అలరించాయి. అయితే చివరి వరకు నిలకడైన ఆటను కనబరచడంలో సఫలమైన స్పెయిన్ ఛాంపియన్‌గా అవతరించింది. యూరో కప్ ట్రోఫీ సాధించడంతో స్పెయిన్‌లో సంబరాలు మిన్నంటాయి. అన్నీ ప్రధాన నగరాల్లో, పట్టణాల్లో వేలాది మంది అభిమానులు వీధుల్లోకి వచ్చి సంబరాల్లో మునిగి తేలారు. స్పెయిన్‌లో ఎక్కడ చూసినా సందడి వాతావరణం కనిపిస్తోంది.




## ఇంకొంత కాలం

# ఆడతా : రోహిత్

**ముంబై:** భారత జట్టుకు టీ20 ప్రపంచకప్ 2024 ట్రోఫీ అందించిన రోహిత్ శర్మ.. పొట్టి ఫార్మాట్ నుంచి రిటైర్‌మెంట్ తీసుకున్న విషయం తెలిసిందే. ఫైనల్ మ్యాచ్ అనంతరం జరిగిన మీడియా సమావేశంలో హిట్‌మ్యాన్ ఈ విషయాన్ని వెల్లడించాడు. టెస్ట్, వన్డే ఫార్మాట్‌లలో మాత్రం ఆడుతానని రోహిత్ స్పష్టం చేశాడు. అయితే టెస్ట్, వన్డే ఫార్మాట్ల నుంచి కూడా రోహిత్ త్వరలోనే తప్పుకుంటాడని సోషల్ మీడియాలో అనేక ఊహాగానాలు చక్కర్లు కొడుతున్నాయి. కెరీర్‌కు గుడ్‌బై చెప్పే సమయం దగ్గరపడిందంటూ పలువురు అంటున్నారు. వచ్చే ఏడాది జరగనున్న వరల్డ్ టెస్ట్ ఛాంపియన్‌షిప్ 2023-25కి కెప్టెన్‌గా రోహిత్ శర్మ వ్యవహరిస్తాడని బీసీసీఐ సెక్రటరీ జైషా ఇటీవల స్పష్టం చేశారు. ఈ నేపథ్యంలో పూర్తిస్థాయి రిటైర్‌మెంట్‌పై రోహిత్ తాజాగా స్పందించాడు. టెన్షన్ వద్దని, ఇంకొంత కాలం తాను క్రికెట్ ఆడతానని హిట్‌మ్యాన్ స్పష్టం చేశాడు. డాలస్‌లో క్రికెట్ అకాడమీ ప్రారంభానికి వెళ్లిన రోహిత్.. అక్కడ అభిమానులు అడిగిన ప్రశ్నకు సమాధానం ఇచ్చాడు. 'నేను ఇంకొంత కాలం క్రికెట్ ఆడతా. సుదీర్ఘ ప్రణాళికలేమీ లేవు. ప్రస్తుతానికి నా దృష్టి అంత క్రికెట్‌పైనే' అని ఓ అభిమాని అడిగిన ప్రశ్నకు రోహిత్ జవాబి చ్చాడు. ఐపీఎల్‌లో ఇంకొన్నాళ్లు హిట్‌మ్యాన్ కొనసాగనున్నాడు. జులై చివర లో శ్రీలంక టూర్‌కు భారత జట్టు వెళ్లనుంది. ఈ సిరీస్ నుంచి రోహిత్ శర్మ విశ్రాంతిని తీసుకునే అవకాశం ఉంది. శ్రీలంక టూర్ అనంతరం జరిగే బంగ్లాదేశ్, న్యూజిలాండ్, ఆస్ట్రేలియా సిరీస్‌లలో రోహిత్ ఆడనున్నాడు. శ్రీలంక టూర్‌కు విరాట్ కోహ్లీ కూడా అందుబాటులో ఉండే అవకాశాలు తక్కువ. ఇక శ్రీలంక టూర్ నుంచే కొత్త కోచ్ గౌతమ్ గంభీర్ బాధ్యతలు స్వీకరించనున్నాడు.

## ధోనీ జిడ్డు బ్యాటింగ్‌తోనే 2019 ప్రపంచకప్‌లో

# టీమిండియా ఓడింది : సౌరవ్ గంగూలీ




**కోల్‌కతా:** భారత క్రికెట్‌లో అత్యంతగా బాధపెట్టే సందర్భం ఏదైనా ఉందా? అంటే అది 2019 వన్డే ప్రపంచకప్ సెమీఫైనల్ ఓటమి. న్యూజిలాండ్‌తో జరిగి న ఆ మ్యాచ్‌లో భారత్ 18 పరుగుల తేడాతో ఓడి టోర్నీ నుంచి నిష్క్రమించింది. ఆ టోర్నీ అసాధారణ ప్రదర్శనతో సెమీఫైనల్ చేరిన టీమిండియా.. తప్పక గెలవాల్సిన ఆ మ్యాచ్‌లో మాత్రం దారుణంగా విఫలమైంది. వర్షం కారణంగా రెండు రోజుల పాటు జరిగిన ఈ మ్యాచ్‌లో ముందుగా బ్యాటింగ్ చేసిన న్యూజిలాండ్ నిర్ణీత 50 ఓవర్లలో 8 వికెట్లకు 239 పరుగులు చేసింది. అనంతరం లక్ష్యచేధనకు దిగిన భారత్.. మ్యాట్ హెన్రీ ధాటికి 24 పరుగులకే నాలుగు వికెట్లు కోల్పోయి పీకల్లోతు కష్టాల్లో పడింది. రిషభ్ పంత్, హార్దిక్ పాండ్యా ఆచితూచి ఆడుతూ ఇన్నింగ్స్ నిర్మించే ప్రయత్నం చేశాడు. కానీ భారీ షాట్స్ ఆడే క్రమంలో ఇద్దరూ ఔటయ్యారు. దాంతో భారత్ 92 పరుగులకే 6 వికెట్లు కోల్పోయిన టీమిండియా ఓటమి అంచున నిలిచింది. ఈ పరిస్థితుల్లో రవీంద్ర జడేజా, మహేంద్ర సింగ్ ధోనీ అసాధారణ బ్యాటింగ్‌తో టీమిండియా శిబిరంలో ఆశలు రేకెత్తించారు. ఓవైపు జడేజా దూకుడుగా ఆడి హాఫ్ సెంచరీ పూర్తి చేసుకోగా.. మరోవైపు మహేంద్ర సింగ్ ధోనీ స్లోగా బ్యాటింగ్ చేశాడు. ఓవైపు చేయాల్సిన రన్ రేట్ పెరుగుతు న్నా ధోనీ సింగిల్స్‌కే పరిమితమయ్యాడు. దాంతో ఒత్తిడికి గురైన రవీంద్ర జడేజా భారీ షాట్ ఆడే క్రమంలో క్యాచ్ ఔట్‌గా వెనుదిరిగాడు. 12 బంతుల్లో 32 పరుగులు చేయాల్సిన పరిస్థితుల్లోనే ధోనీ సింగిల్స్‌కే పరిమితమవ్వడం అందరిని ఆశ్చర్యానికి గురి చేసింది. 49వ ఓవర్ తొలి బంతిని సిక్సర్‌గా తరలించిన ధోనీ హాఫ్ సెంచరీ పూర్తి చేసుకున్నాడు. అదే ఓవర్ మూడో బంతికి క్విక్ డబుల్ తీసే క్రమంలో రనౌటయ్యాడు. దాంతో టీమిండియా 221 పరుగులకే కుప్పకూలి టోర్నీ నుంచి నిష్క్రమించింది. ఈ మ్యాచ్‌కు కామెంటేటర్‌గా వ్యవహరించిన సౌరవ్ గంగూలీ.. ధోనీ వ్యూహాన్ని తీవ్రంగా తప్పుబట్టాడు. అసలు ధోనీ ఏం చేస్తున్నాడో తనకు అర్థం కావడం లేదన్నాడు. మాటలు రావడం లేదని తన వ్యాఖ్యా నంలో చెప్పుకొచ్చాడు. అతని జిడ్డు బ్యాటింగ్ కారణంగానే ఈ మ్యాచ్‌లో టీమిండియా ఓటమి పాలైందని చెప్పుకొచ్చాడు. ధాటిగా ఆడాల్సిన స్థితిలో సింగిల్స్ తీయడం ఏంటని అసహనం వ్యక్తం చేశాడు. ధోనీ రనౌట్ కాకుంటే మ్యాచ్ గెలిపించేవాడని అతని ఫ్యాన్స్ కామెంట్ చేస్తున్నారు. అప్పటికే భారత్ 10 బంతుల్లో24 పరుగులు చేయాలి. ధోనీ ఔటవ్వకపోయి ఉంటే... ఫలితం భారత్‌కు అనుకూలంగా ఉండేది. చివరి 10 బంతుల్లో మూడు సిక్స్‌లు బాదినా టీమిండియా సునాయసంగా గెలిచేది.

## తొలి భారత కెప్టెన్‌గా

# చరిత్ర సృష్టించాడు




**ముంబై:** శుభ్ మన్ గిల్ కెప్టెన్ గా తొలి సిరీస్ లోనే చరిత్ర సృష్టించాడు. అద్భుతమైన ఒక రికార్డును సొంతం చేసుకున్నాడు. జింబాబ్వేతో జరిగి న టీ 20 సిరీస్ ను టీమ్‌ఇండియా 4-1 తేడాతో గెలిచిన సంగతి తెలిసిందే. మొదటి మ్యాచ్ ఓటమి పాలై, తర్వాత నుంచి హరారేలో పిచ్ పరిస్థితి అర్థం చేసుకుని మనవాళ్లు అదరగొట్టారు. అయితే ఒకటే గ్రౌండులో 5 మ్యాచ్ లు జరగడం వల్ల టీమ్ ఇండియా యువ జట్టుకి కలిసి వచ్చిందని అంటున్నారు. అదే నాలుగైదు గ్రౌండులు తిప్పి ఉంటే, కొంచెం ఇబ్బందికర పరిస్థితులు ఎదురై ఉండవచ్చునని అంటున్నారు. ఇకపోతే ఇంతకీ గిల్ సాధించిన రికార్డ్ ఏమిటంటే, ఒక ద్వైపాక్షిక టీ 20 సిరీస్ లో విదేశీ గడ్డపై నాలుగు విజయాలు సాధించిన తొలి కెప్టెన్ గా శుభ్ మన్ గిల్ రికార్డు సృష్టించాడు. భారత్ టీ 20 జట్టుకు 14వ కెప్టెన్ అయిన గిల్.. కన్నా ముందు రోహిత్ శర్మ (50), ధోనీ (42), విరాట్ కోహ్లీ (32), పాండ్యా (10), సూర్యకుమార్ (5) తర్వాత అత్యధిక విజయాలు సాధించిన భారత్ కెప్టెన్ గా గిల్ రికార్డుల కెక్కాడు. మొత్తం 5 టీ 20 మ్యాచ్ లు ఆడిన గిల్ 170 పరుగులు చేశాడు. వరుసగా చూస్తే 31,2, 66, 58, 13 ఇలా ఆడాడు. అయితే నాలుగో వన్డేలో యశస్వి సెంచరీకి అడ్డం పడ్డాడనే విమర్శలు వినిపించాయి. అలాగే మూడో వన్డేలో 66 పరుగులు చేసినా, మొదటంతా జిడ్డు బ్యాటింగ్ చేసి, చివర్లో ధనాధన్ ఆడి బాల్స్ వ్యత్యాసాన్ని కవర్ చేశాడనే విమర్శలు వచ్చాయి. నలుగురు ఓపెనర్స్ జట్టులో ఉన్నప్పుడు, తను త్యాగం చేయాల్సింది పోయి, జట్టుని ఇబ్బందిపెట్టాడనే విమర్శలు వినిపించాయి.గిల్ ఒకరకంగా రికార్డు సాధించినా, కెప్టెన్ గా కరెక్ట్ కాదనే విమర్శలు వినిపించాయి. కెప్టెన్ అంటే త్యాగాలకు సిద్ధంగా ఉండాలి సూచిస్తున్నారు. అవి గిల్ లో కనిపించలేదని చెబుతున్నారు. ఒక్క ముక్కలో చెప్పాలంటే నాయకత్వ లక్షణాలు లేవని అంటున్నారు.

Printed, Published and Owned by Adula Thirupathi, Printed at Ramani Web Offset Printers, H.No 8-82/11/1, Auto Nagar, Bommakal Road, Village, mdl & Dist : Karimnagar 505001,Telangana State, Published from 2-5-23, Mudhiraj street, Vemulawada Town, mandal, Siricilla Dist, (Karimnagar Dist) 505302,Telangana State. **Editor: Adula Thirupathi.** Email: prajanaava@gmail.com. Phone No: 99484 33277. RNI NO: TELTEL/2023/87657